
లెక్కించడం ఎలాగో మాకు నేర్పిన భారతీయులకు మేం ఎంతో రుణపడి ఉన్నాం. ఆ పరిజ్ఞానమే లేకపోతే చెప్పుకోదగిన ఒక్క వైజ్ఞానిక ఆవిష్కరణ కూడా సాధ్యమయ్యేది కాదు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

భారతీయ ఔన్నత్యం

ప్రపంచ ప్రముఖుల మనోభావాలు



భారతదేశానికి ఉన్న గొప్ప వారసత్వపు సంపద ఏమిటి? అని నన్ను ఎవరైనా ప్రశ్నిస్తే - సంస్కృతభాషాసాహిత్యాలు, అందులోవున్న అమూల్యమైన విషయాలని తడుముకోకుండా నేను జవాబిస్తాను.

- జవహర్‌లాల్ నెహ్రూ

సలీల్ గేవాలి

భారతీయ ఔన్నత్యం

ప్రపంచ ప్రముఖుల ప్రణామాలు

సలీల్ గేవాలి

సంపాదకులు

డా॥ మురళి అహోబిల వర్ఝుల

Former National Research Council Scientist, NASA
Johnson Space Center, Houston and Scientist at
The Lunar and Planetary Institute (LPI), Houston, USA

తెలుగుసేత

ఖందవల్లి సత్యదేవ ప్రసాద్

అకడమిక్ పబ్లికేషన్స్

షిల్లాంగ్



We are responsible for what we are, and whatever we wish ourselves to be, we have the power to make ourselves. If what we are now has been the result of our own past actions, it certainly follows that whatever we wish to be in future can be produced by our present actions; so we have to know how to act.

-Swami Vivekananda

"మానవ స్వభావం గురించి, అంతరంగ స్వరూపం గురించి భారతదేశంలోనే తొలిసారిగా అన్వేషణ మొదలైంది ! సత్యమైన ఆత్మ గురించి, సృష్టి స్థితిని పర్యవేక్షించే సాకార దేవతల గురించి ఇక్కడనే తొలిసారిగా జిజ్ఞాస మొదలైంది. ధార్మిక ఆదర్శాలు, ఆధ్యాత్మిక మథనాలు ఇక్కడనే సముత్కర్ష స్థితికి చేరుకున్నాయి ! ఈ దేశంలో పొంగులెత్తిన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక తరంగాలే మాటిమాటికి ప్రపంచ మానవ జీవన క్షేత్రంలో సంస్కారాలను పండించాయి. మరోసారి ఈ దేశం నుండి ఈ ప్రవాహం ప్రపంచాన్ని స్పృశించవలసిన సమయం ఇది...!"

- స్వామి వివేకానంద

(వివేకానంద సంక్షిప్త సమగ్ర గ్రంథావళి నుంచి)



సలీల్ గేవాలి
సంకలన కర్త

నామాట

ప్రాచీన ఋషుల దృక్పథం దేశకాలాతీతమైనది. వారికి ముందుగా నా కృతజ్ఞతాపూర్వక ప్రణామాలు. అట్టి మహానుభావులకు జన్మనిచ్చిన మన పవిత్ర పుణ్య భారతమాతకు శతకోటి వందనాలు !

ప్రపంచ ప్రసిద్ధులైన మేధావుల అభిప్రాయాలను మనదేశ వైదిక, వైజ్ఞానిక, సాంస్కృతికసంపద గురించి వారి ప్రశంసా వాక్యాలను ఒకచిన్న పుస్తకంగా వెలువరించాలనేది నా చిరకాల స్వప్నం. ఈ పనిలో స్ఫూర్తి ఇచ్చిన ఆధునిక విజ్ఞానులు, తత్త్వవేత్తలు అయిన శ్రీ స్వామి వివేకానంద, రాల్ఫ్ ఎన్.ఎమర్సన్, పరమహంస యోగానంద మొదలగు వారికి నేనెంతో ఋణపడి వుంటాను. 1980 ప్రారంభదశకంలో నేను చదివిన వారి పుస్తకాలు నా ఈ

ప్రయత్నానికి ఎంతో తోడ్పడ్డాయి. ఈ పుస్తకం రాబోయేతరాలకు చెందిన భారతీయులు మనదేశ వైభవాన్ని ఆకళింపు చేసుకొనేందుకు, తద్వారా వివిధరంగాలలో మరిన్ని విశేషాలను అధ్యయనం చేసేందుకు స్ఫూర్తినిచ్చి, దారిచూపే వేగుచుక్కగా కాగలదని ఆశిస్తున్నాను.

ప్రఖ్యాత శాస్త్రవేత్తలైన ఫ్రిడ్జాఫ్‌కాప్రా, ఆండ్రూథామస్, రాల్ఫ్ ఎమర్సన్, హెన్రీడేవిడ్ థోరో, జూలియస్ రోబర్ట్, ఓపెన్‌హీమర్ మొదలగు వారి రచనలు ఈ పుస్తకం రూపుదిద్దుకోవటానికి తోడ్పడ్డాయి. భారతీయ ఔన్నత్యం పై ప్రపంచ ప్రసిద్ధులైన మేధావుల అభిప్రాయాలను క్రోడీకరించి ఈ రూపంలో ప్రచురించడానికి వారి రచనలే నాకు స్ఫూర్తిదాయకాలు!

ఆణిముత్యాల వంటి పెద్దల సూక్తులను నాకందించిన అనేక రచయితలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని రూపొందించటంలో తమ విలువైన సలహాలను అందించిన ప్రముఖులు, అన్నా హొరిహన్ (కాలిఫోర్నియా), శ్రీ సంజయ్‌భారత్ (హైదరాబాదు), శ్రీ దొమ్మరాజు కృష్ణంరాజు, శ్రీ నరేష్ ఆర్యా గార్లకు ఎంతో ఋణపడి వుంటాను.

ఈ ప్రయత్నంలో నాకు ప్రోత్సాహాన్ని అందించి పుస్తక వ్యాప్తికి తోడ్పడిన ఎందరో మహానుభావులకు ఎంతో కృతజ్ఞుణ్ణి.

నా ఆంగ్ల పుస్తకం 'Great Minds on India' కు తెలుగు అనువాదం చేసి "భారతీయ ఔన్నత్యం"గా అందించిన బ్రహ్మశ్రీ కౌతా మార్కండేయ శాస్త్రి, శ్రీ ఖండవల్లి సత్యదేవ ప్రసాద్, శ్రీ డి. వేణుగోపాల్ గార్లకు నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకానికి 'ముందు మాటలు' వ్రాసిన సాహితీమూర్తులు, 'మహామహోపాధ్యాయ' బ్రహ్మశ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు (పద్మశ్రీ పురస్కారగ్రహీతలు) డా॥ కె. అరవిందరావు, IPS (Rtd DGP). బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ (ఋషిపీఠం సంపాదకులు) గార్లకు శతాధిక వందనాలు సమర్పిస్తున్నా. వీరందరికీ నా పుస్తకాన్ని పరిచయం చేసి, తెలుగు పుస్తకం వెలువడటానికి సహకరించిన మిత్రులు శ్రీ బి. యస్. శర్మ (ప్రజ్ఞాభారతి, ఆం.ప్ర) గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు.

– సలీల్ గేవాలి

Shillong-2, Meghalaya.
Email: sgewali@gmail.com
Phone: 9774140451, 9863028358

నా దేశ వైభవాన్ని కనుగొన్నాను

ఈ 'భారతీయ ఔన్నత్యం' పుస్తకానికి ఆంగ్ల మూలమైన Great Minds on India పుస్తకాన్ని ఎలా తయారు చేసానో వివరించటం ఈ వ్యాసం ఉద్దేశ్యం. నాకు నాదేశం ఎడల వున్న అపారమైనప్రేమ ఈ పుస్తక తయారీకి తొలి అడుగు. మా తండ్రిగారు బాల్యంలో నాకు వివేకానందుని రచనలు పరిచయం చేయటంతో దేశ ఔన్నత్యంపై ప్రేమ ద్విగుణీకృతమైంది. స్వామి వివేకానందతోపాటు, అరబిందయోగి, పరమహంస యోగానంద, గాంధీజీ నాకు స్ఫూర్తి ప్రదాతలయ్యారు. వారి రచనలు క్షుణ్ణంగా చదివే అవకాశం నాకు కల్గింది. 10 సం॥లు వయస్సులో వుండగానే 'రౌజింగ్ కాల్ టు ది నేషన్' అనే వివేకానందుని పుస్తకం జీవితం పట్ల నా దృక్పథాన్ని మార్చివేసింది. ఆ తరువాత భగవద్గీత, ఉపనిషత్తుల పరిచయంతో జీవితపరమార్థం పై ఒకింత అవగాహన కల్గింది.

1998 సం॥లో ఓ చలికాలంలో నేను గౌహతి నుంచి ఢిల్లీ ప్రయాణం చేస్తున్నప్పుడు - స్టేషన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" పుస్తకం కొనుక్కున్నాను. 56 గంటల సుదూర ప్రయాణ సమయంలో పుస్తకాన్ని చివరికంటా చదివాను. ఆ పుస్తకంలో వున్న ఎందరో ప్రపంచ ప్రసిద్ధి చెందిన వేదాంతుల భారత ప్రశంసావాక్యాలు నన్ను అమితంగా ఆకర్షించాయి. మనదేశ సంస్కృతి, విజ్ఞానం, మన భాషలలోని సాహిత్యాల ఔన్నత్యంపై విదేశీ ప్రముఖులన్న మాటలు నా చెవిలో మార్మోగాయి.

ఆ పిమ్మట 'ఓ యోగి ఆత్మకథ' పుస్తకం (శ్రీ పరమహంస యోగానంద) నన్ను విశేషంగా ప్రభావితం చేసింది. భారతదేశ విశిష్టత, ఔన్నత్యం పై నాకు మరింత అవగాహన కల్పించేలా చేసిన ఇతర రచనలు రాల్ఫ్ ఎమర్సన్, ఓపెన్‌హీమర్ వ్రాసిన గ్రంథాలు. నా దేశం ఎంత గొప్పదో అప్పుడే తెల్సుకున్నాను. నా భారత్ గురించి నాకు తెలియని, తెలియజేయబడని సత్యాల్ని తెల్సుకున్నాను.

U.F.O. శాస్త్రజ్ఞుడు థామస్ ఆండ్రూ వ్రాసిన 'We are not First' (మేము ఆద్యులం కాము) అనే పుస్తకం నా జీవితాన్నే మలుపు తిప్పిందని చెప్పవచ్చు. అందులో పేర్కొన్న విషయాలు అందరికీ తెలియాలని భావించి, ఈ పుస్తక సంకలనం మొదలుపెట్టాను.

శాస్త్ర విజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతూ, ఆవిష్కరింప బడుతోన్న ఎన్నో నూతన విషయాలు ప్రాచీన భారత గ్రంథాలలో ఎప్పుడో పేర్కొనబడినవేనని నోబుల్ బహుమతి గ్రహీతలెందరో పేర్కొనటం నన్ను ముగ్ధున్ని చేసింది.

'క్వాంటంఫిజిక్స్' అధ్యయనంలో భారతీయ వేదాంత గ్రంథాలైన ఉపనిషత్తులు, వేదాలు తమకు తోడ్పడ్డాయని మహాశాస్త్రజ్ఞులైన ఎర్విన్ ష్రోడింగర్, జూలియస్ ఓపెన్‌హీమర్, డేలిబాం, హైసన్‌బర్గ్‌లు అన్నారని చదివాక నేను ఆశ్చర్య చకితుడనయ్యాను.

"భారతీయ వేదాంతంపై కొంతమందితో చేసిన చర్చల ఫలితంగా అప్పటివరకు తికమకపెట్టిన క్వాంటంఫిజిక్సు సూత్రాలు నాకు అర్థవంతంగా కనిపించాయి" అని నోబుల్ బహుమతి గ్రహీత 'వెర్నర్ హైసన్‌బర్గ్' అన్నారు.

ప్రాచీన భారతీయ వేదాంత గ్రంథాలలో ఎంతో శాస్త్రీయత వుండటంవల్లనే పాశ్చాత్య మేధావులు ఎందరో ఇంతగా పొగడ్తల వర్షం కురిపించరని నేను భావించాను.

ఈ సత్యవాక్కులు ప్రాచీన భారతీయ విద్యలపట్ల నాకున్న గౌరవాన్ని ఇనుమడింప చేసాయి. విదేశస్థులు వ్రాసిన వందకు పైగా ప్రాచీన వేదాంత గ్రంథాలను నేను జిజ్ఞాసతో అధ్యయనం చేయుటం ఆరంభించాను. భాషాశాస్త్ర గ్రంథాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు, ఆయుర్వేదం, జ్యోతిష్యశాస్త్రం పఠించాను. అందులోని

విషయాలు నన్ను కట్టిపడేసాయి. ప్రఖ్యాత అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త - ఫ్రిడ్జాఫ్ కాప్రా వ్రాసిన The Tao of Physics, పి. సింగాల్ అందించిన India & world Civilisation, వెండేల్ థామస్ రచించిన Hinduism invades America, థామస్ హోగ్‌బెన్ వ్రాసిన 'Mathematics Million, మారైస్ మీటర్‌లింక్ అందించిన The Secret ఇంకా ఎన్నో.... చదివి, జీర్ణించుకొన్నాక దేశంకోసం ఏదైనా చేయాలనే కోర్కె బలపడింది.

భారతమాత సంతానమే తన తల్లి వైభవాన్నీ, ఔన్నత్యాన్ని గుర్తించలేకపోవటం నా ఎదలో ముల్లుగా బాధించసాగింది. 'పదహారు సంవత్సరాలు నా విద్యాలయ పఠన జీవితంలో ఈ సత్యాలు నాకెందుకు బోధించలేదో?' అని ఆశ్చర్యపడ్డాను. దుఃఖంతో రోదించాను... భారతీయులుగా గర్వించే ఈ విషయాలను ఎక్కడా ప్రస్తావించకపోవటం సరే, నకారాత్మకమైన, అసత్యమైన విషయాలను విద్యార్థుల బుర్రల్లోకి ఎక్కించటం నేను గమనించాను.

పైథాగరస్ గ్రీసు దేశం నుంచి భారతదేశం వచ్చి జ్యామెట్రీ, ఆధ్యాత్మికత విద్య అధ్యయనం చేసారనే విషయం నా పాఠ్యపుస్తకాల్లో ఎక్కడా చదవలేదు. కానీ.... ప్రపంచ ప్రఖ్యాత మేధావి Francis Voltair రచనల ద్వారా నేను తెలుసుకొన్నా!

ఆంగ్ల సాహిత్య రంగంతో పరిచయం వున్న వారందరికీ సుపరిచితులు - 'రాల్ఫ్ వాల్డో ఎమర్సన్' - భారత వైదిక సంస్కృతితో స్ఫూర్తి పొందిన ఇతను 'బ్రహ్మ' అనే ఓ పద్యం

వ్రాసిన సంగతి ఎందరికి తెలుసు? టి. ఎస్. ఇలియట్ పేరు కూడా మనలో చాలామంది వినే వున్నాం. అతను వ్రాసిన The Waste Land పద్యకావ్యం "ఓం శాంతిః శాంతిః శాంతిః"తో సమాప్తం చేసిన విషయం ఎందరెరుగుదురు?

అందులోని What the Thunder said అనే ఓ పద్యానికి ఆధారం 'బృహదారణ్య ఉపనిషత్' అని మన విద్యార్థులు ఎరుగుదురా?

స్వాతంత్ర్యం వచ్చాక కూడా మన పాఠ్యపుస్తకాలు మనం గర్వించే ఈ విషయాలను ఎందుకు బోధించవో నాకు బోధపడదు.

రవీంద్రనాథ్‌టాగోర్ రచనలలోని వేదాంత విషయాలు ఐన్‌స్టీన్ వంటి వారినే ఆకర్షించాయి. వివేకానందుని ఉపన్యాసాలతో నికోలాస్ టెస్లా, రోమారోలా వంటి వారెందరో ప్రభావితులయ్యారు.

ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'The Tao of Physics; Un Common Wisdom' పుస్తకాలను నేను రెండోసారి చదివినప్పుడు అందులో తారసపడిన భారత ప్రశంసా వాక్యాలను సేకరించాను.

ప్రపంచ ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త, అణుబాంబు పితామహునిగా కీర్తింపబడిన "ఓపన్‌హీమర్' ఉపనిషత్తులను భగవద్గీతను ఎంతో ఆదరంతో అధ్యయనం చేసారని తెలుసుకొని ఆశ్చర్యపడ్డాను.

షిల్లాంగ్‌లో ప్రసిద్ధిపొందిన పాత పుస్తకాల షాపు వుంది. అక్కడే నాకు పుస్తకాల నిధి లభించింది. వోల్టైర్, హెర్డర్, విలియం జోన్స్, ఫ్రెడ్రిక్ వాన్ ష్లెగెల్, మాక్సు ముల్లర్, హెన్రీ డేవిడ్ థోరో వంటి ప్రసిద్ధులు అందించిన అనువాద గ్రంథాలు కొనుక్కున్నాను.

ఎంతో కష్టపడి 1998 నాటికి విషయ సంగ్రహణ అయితే చేసాను గానీ... ప్రచురించేదెలా? కుటుంబ బాధ్యతలు తీరి, అర్థిక వనరులు సమకూర్చుకొనేసరికి దశాబ్దం దాటింది. 2009 సంవత్సరంలో నా కలలు ఫలించేలా మూల ఆంగ్ల ప్రతి విడుదలైంది. 'Great Minds on India' పేరిట ఓ రంగురంగుల పుస్తకం తయారైంది. మేఘాలయ గవర్నరు కరకమలాలమీదుగా పుస్తకం ఆవిష్కరింపబడింది.

నా అంచానాలకు మించిన ప్రతిస్పందన దేశవిదేశాల శాస్త్రజ్ఞుల నుంచి లభించింది. ప్రశంసల జల్లులు వెల్లువెత్తాయి. వివిధ ప్రదేశాల నుంచి ఫోన్లు నన్ను ఉక్కిరి బిక్కిరి చేసాయి. నాసాకి చెందిన భారతీయ శాస్త్రజ్ఞుడు ప్రొ. ఎ.వి. మురళి ఫోన్లో అభినందించటం నాకు అమిత ఆనందాన్నిచ్చింది.

"మీరు సేకరించిన ఈ వాక్యాలు చూసి ఆశ్చర్యచకితుడనయ్యాను. ఇటువంటి సేకరణ ఇంతకు ముందు ఎవరూ చేయలేదు. ఈ వాక్యాలు పార్లమెంటు భవనంపైనా, రాష్ట్ర

అసెంబ్లీల గోడలపై చెక్కబడాలి. పాఠశాలల్లో ప్రదర్శించాలి. వీటిని విధిగా విద్యార్థుల చేత చదివించాలి. ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఈ శాస్త్రజ్ఞులు ఎవరో వారి మనోభావాలేమిటో, వారికి స్ఫూర్తి ఏమిటో మనవాళ్లందరికీ తెలియాలి" అని నాతో అన్నారు.

విశ్వవిఖ్యాత ప్రచురణ సంస్థ పెంగ్విన్ నుంచి వచ్చిన ఈమెయిల్ నన్ను మరింత ముగ్ధున్ని చేసింది. Great Minds on India ప్రచురిస్తామని వారు చెప్పారు. ఇది దైవకృప వల్ల జరిగిందే - నా కృషికి దేవుడిచ్చిన వరంగా నేను భావించాను.

ఈ మహోన్నత వ్యక్తుల అభిప్రాయాలు మనదేశ ప్రజలను ఉత్తేజితులను చేస్తాయని ఆశిస్తాను.

ఈ నా దేశ వారసత్వ విజ్ఞానం నేటి మేధావులను ప్రభావితం చేయుగాక !

మహా ఋషులకు జన్మ నిచ్చిన, ప్రపంచ మేధావులచే ప్రశంసింపబడిన భారతమాత సంతానంలోని వారెవరూ మన దేశాన్ని గురించి చెడుగా మాట్లాడుకుందురు గాక! ఇదే నా ప్రార్థన!!

- సలీల్ గేవాలి

మహామహోపాధ్యాయ
ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు
పద్మశ్రీ అవార్డు గ్రహీత,
సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులు,
విశ్రాంత సంస్కృత ఆచార్యులు,
హైదరాబాద్.



శ్రీ

ఓమ్ స్వస్తిశ్రీ గణేశాయ నమః

ప్రత్యభిజ్ఞ

మంచి నేర్పు గల ఎందరో శిల్పులు చాలాకాలం శ్రమించి నిర్మించిన అత్యద్భుతములైన గోపుర-ప్రాసాదాదులను గాని అతివిశాలమైన స్థలంలో విస్తరించి ఉన్న మహావృక్షాదులను గాని చూచినప్పుడు, మహా మేధావులు అతిలోక సౌందర్యవంతులు, సద్గుణాఢ్యులు అయిన కొందరు వ్యక్తులను గూర్చి విన్నప్పుడు లేదా వారితో ప్రప్రథమంగా పరిచయం ఏర్పడినప్పుడు గాని గుణగ్రహణ ప్రవణులైన వారెవరూ కూడ ఆశ్చర్యచకితులై, ప్రశంసించకుండా ఉండజాలరు. ఎవ్వడైనా అలా ఉండగలిగితే అతడు, పండితరాయలు చెప్పినట్లు నరపశువేనా అయి ఉండాలి లేదా పశుపతియైనా అయి ఉండాలి - "నృ పశుః అథవా అయం పశుపతిః". అలాంటి వాటిని, వారిని చూచి ఆనందాతిరేకంతో ప్రశంసించడానికి బదులు వాటిలోనే, వారిలోనే ఏవేవో దోషాలను వెదకి వాటిని ఎత్తి చూపుతూ నిందిస్తూ ఆనందించేవాళ్లను ఏమనాలో పండితరాయలే చెప్పాలి!

ఐహికమైన శాంతి సుఖాలకు, పారలౌకికమైన నిఃశ్రేయసానికీ బాటలు వేసి, వాటిపై భారతీయ సంతతివారినే కాక వారితో సంబంధం ఏర్పరచుకొన్న వివిధ దేశాలకు చెందినవాళ్లను కూడ అనాదికాలం నుంచి నడుపుతున్న సనాతనధర్మాన్నీ, అతి విస్తృతమైన ప్రాచీన భారతీయ వాఙ్మయాన్నీ గూర్చి పరిచయం సంపాదించుకొన్న సహృదయులైన మేధాసంపన్నులు తమ ఆనందాన్నీ, గుణ పక్షపాతత్వాన్నీ ప్రకటిస్తూ ప్రశంసించారంటే ఇందులో ఆశ్చర్య ఏమీ లేదు.

మానవుని సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే వివిధ క్షేత్రాలలో భారతీయులు సాధించిన అసాధారణములైన కొన్ని ఉపలబ్ధులను కొనియాడిన, ప్రపంచంలోని ఎందరో మేధావులు ఆవిష్కరించిన అభిప్రాయాలను ప్రశంసావాక్యాలను సేకరించి కూర్చిన 'భారతీయ ఔన్నత్యం' అనే ఈ గ్రంథం అతి ప్రాచీనములైన భారతీయ సంస్కృతి-సంప్రదాయాదుల వైశిష్ట్యాన్ని అద్దం పట్టినట్లు స్పష్టంగా విశదీకరిస్తున్నది.

ఏ దేశం వారికి ఆ దేశం సంస్కృతి సంప్రదాయాదుల మీద చాల అభిమానం ఉండడం సహజమే అయినా వాటిని ఇతర దేశీయులు కూడా ప్రశంసించినపుడు – "ప్రాయః ప్రత్యయమాధత్తే స్వగుణేషు ఉత్తమాదరః" (ఉత్తమ పురుషులు ఆదరం చూపినప్పుడు తమ గుణాలమీద నమ్మకం ఏర్పడుతుంది) అని కాళిదాసు

చెప్పినట్లు వారి ఆదరాభిమానాలు దృఢం అవుతాయి. ఏతత్ప్రశంసావచన సంకలనం ద్వారా పరితలకు తమ సంస్కృతి పట్ల ఆదరాన్ని పెంపొందించిన సంకలనకర్తలైన శ్రీ సలీల్‌గవాలి ప్రయత్నం సర్వదా ప్రశంసనీయమైనది.

హిందూ మత శ్రద్ధాళువులెవరూ హిందూ మతానికీ, భారతీయ సంస్కృతికీ విరుద్ధంగా జరుగుతూన్న దుష్ప్రచారమనే పెనుతుఫానులో కొట్టుకొనిపోకుండా నిలదొక్కుకొని దాని ప్రభావాన్ని తగువిధంగా ఎదుర్కొనడానికి మహాపురుషుల ఈ సనాతనధర్మ ప్రశంసాసూక్తులు ఒక్కొక్కటి ఒక్కొక్క అస్త్రంగా ఉపయోగిస్తుందని నా విశ్వాసం.

ఇప్పుడు ఏతాదృశగ్రంథాల ద్వారా హిందూ సమాజానికి చేయవలసినదల్లా 'ప్రత్యభిజ్ఞ' అనగా హిందూ మత యథార్థ స్వరూప విజ్ఞానం కలిగించడమే - ఈ ప్రత్యభిజ్ఞ కలిగితే ఒడుదుడుకులన్నీ అవే సర్దుకొంటాయి.

హైదరాబాదు

18.11.2012

- పుల్లెల శ్రీరామచంద్రుడు



Dr. K. Aravinda Rao
IPS
Retired D.G.P.,
Hyderabad.

మన మూలాల గొప్పతనం తెల్సుకోవాలి

భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్నిగూర్చి విఖ్యాత పాశ్చాత్య విద్వాంసుల మాటల్ని గ్రంథరూపంలో సంకలనం చేయడం ఒకవిధంగా సంతోషకరమైనా, మరోవిధంగా బాధాకరం కూడ. మన ఔన్నత్యాన్ని మరొకరు చెప్పినా వినిపించుకోని స్థితిలో ప్రస్తుత భారతీయ మేధావులున్నట్లు నా భావన. ఇందరు విద్వాంసులు మన సంస్కృతిని ప్రశంసించినా పాశ్చాత్యులు, వామపక్ష మేధావులు చేసిన విమర్శలనే మనవారు ప్రమాణంగా తీసుకొని మన వారసత్వాన్ని తెలుసుకునే కనీస ప్రయత్నం చేయక దాన్ని విమర్శించడం చూస్తున్నాం. మరోవైపు మన వారసత్వ పరిరక్షకులైన ప్రాచీన విద్వాంసులు కూడా మన సంస్కృతిలోని అత్యున్నతమైన, ఉదారమైన విషయాల్ని ఆధునిక విద్యావిధానంలో ఎదిగినవారికి శాస్త్రీయంగా తెలియజేయడంలో విఫలమవుతున్నారు. సంప్రదాయ చట్రంలో విజ్ఞానాన్ని బంధించి, ప్రాచీన అధ్యాపన ధోరణిలో ఏ కొద్దిమందికో ఉపనిషత్తులు మొదలైన వాటిని బోధించే సంప్రదాయం నేటికీ ఉండడం శోచనీయం. ఆధునికులకు మన మూలాల గొప్పతనమేమిటో తెలియకపోవడానికి కారణం మన తాత్త్విక పునాదుల్ని నిర్లక్ష్యం చేయడం.

ప్రస్తుతగ్రంథంలో ప్రముఖులు ప్రశంసించినవి మన ఉపనిషత్తులు, యోగశాస్త్ర, భగవద్గీత మొదలైనవి. ఇవి మన

సంస్కృతికి సాఫ్ట్‌వేర్ లాంటివైతే మత ఆచారాలు, విశ్వాసాలు మొదలైనవి హార్డ్‌వేర్ లాంటివి.

ఈనాడు మన తాత్త్విక మూలాన్ని మరిచి కేవలం హార్డ్‌వేర్‌కు మెరుగులు దిద్దుతున్నాం. దీనివల్ల మనలోని విద్యాధికులే దీన్ని విమర్శిస్తున్నారు. ఆధునికులు, సంప్రదాయవాదులు కూడా ఆత్మశోధన చేసుకోవాలి.

సమాజంలో మార్పు సహజంగా ఉంటుంది. ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో ఈ మార్పు మరింత వేగవంతమైంది. ఈ వేగంగా పరుగెత్తే సమాజాన్ని, మార్పును నిందించకుండా సమాజానికి ఆధునికధోరణిలో మన సంస్కృతిని ఎలా అందజేయాలో, దాని ప్రక్రియ ఏమిటో అని ఆలోచించడం మన కర్తవ్యం. అలా చేయలేనపుడు పాశ్చాత్య సంస్కృతీ ప్రవాహంలో మన సంస్కృతి అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఈ గ్రంథంలో పేర్కొన్న చాలామంది ప్రముఖులు భారత సంస్కృతిపై ఆదరం ఉన్నవాళ్ళే. కొందరు (మాక్స్‌ముల్లర్ వంటి వాళ్లు) ఈ సంస్కృతిని ఎలాగైనా కనుమరుగు చేయాలి అనే ప్రయత్నంలో భాగంగా మన సంస్కృతిని అధ్యయనం చేసేవారు. ఇటువంటివారు నేటికీ వున్నారు. పాశ్చాత్య సాంస్కృతిక సామ్రాజ్యవాదాన్ని (Cultural imperialism) వ్యాపింపచేస్తున్న ఈ తరుణంలో ఈ గ్రంథం మన విద్యావంతుల్ని కొందరినైనా మన సంస్కృతిని పరిశోధించి పరిరక్షించడానికి కార్యోన్ముఖుల్ని చేస్తుందని నా ఆశ.

- కె. అరవిందరావు

హైదరాబాదు
12-12-2012



బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ
సంపాదకులు,
'ఋషిపీఠం', ఆధ్యాత్మిక మాసపత్రిక.

పౌరులలో ఆత్మగౌరవం పెంపొందించే పుస్తకం

భారతదేశం జ్ఞానదేశం. యుగాలనుండి మహర్షుల తపశ్శక్తితో ఆవిష్కృతమైన దివ్యజ్ఞానం - 'భౌతిక-ధార్మిక-ఆధ్యాత్మిక' రహస్యాలను విశ్వానికి అందించింది.

పరాయి దాడులతో, స్వదేశీయుల ఉదాశీన నిర్లక్ష్యధోరణులతో విస్మరింపబడిన ప్రాచీన వైభవం - ఆశ్చర్యకరంగా నేటికీ ఒక అదృశ్యధారగానైనా మిగిలి ఉంది.

సహస్రాబ్దాలుగా భారతీయ మేధావులందించిన విద్యలు, ఈ దేశపు స్వాభావిక జీవన విధానంలోని మాధుర్యాలు, తాత్త్విక దృక్పథాలలో గాంభీర్యాలు ఎందరో పాశ్చాత్య విజ్ఞానవేత్తలను, తాత్త్వికులను, సామాజిక శాస్త్రవేత్తలను అబ్బురపరచాయి. వారు పరిశీలించి పరిశోధించిన భారతీయవైభవాలను సమీకరించి, వారి ఆంగ్ల వాక్యాలకు అనువాదం చేసి ఈ 'భారతీయ ఔన్నత్యం' గ్రంథం అందిస్తున్నారు.

దీనిని సమకూర్చిన శ్రీసలీల్‌గవాలి శ్రమ అభినందనీయం, ప్రశంసనీయం. ఇలాంటి గ్రంథాలను నేటితరం భారతీయులు పఠించి గ్రహించి, మన దేశవైభవాన్ని పునర్నిర్మించవలసిన అవసరం ఉంది. ఇతరుల మెప్పును పొందిన ఘనతను తెలుసుకుంటే, మనపై ఉన్న విమర్శలకు సమాధానాలను చెప్పగలం. ఆత్మగౌరవం, దేశభక్తి ఈ దేశ పౌరులకు కలిగించడంలో ఈ సద్గ్రంథం సముచిత పాత్ర వహించగలదు.

భాగ్యనగరం,
10-12-2012

ధన్యవాదాలతో
-సామవేదం షణ్ముఖశర్మ

B. S. Sarma
Organising Secretary,
Pragna Bharathi (A.P.)
Hyderabad.



ఆత్మవిస్మృతి సమస్యకు 'అక్షర చికిత్స'

భారతీయ సంస్కృతీవైభవం పట్ల అపారమైన భక్తి, శ్రద్ధలున్న దేశభక్తులు శ్రీ సలీల్‌గవాలి (మేఘాలయా). ఆయన 2009 సం॥లో ఆంగ్లంలో ప్రచురించిన Great Minds on India పుస్తకాన్ని అన్ని ప్రాదేశిక భాషల్లోకి అనువదించ సంకల్పించటం, దానికి అనుగుణంగా తెలుగు పుస్తకాన్ని అందించే బృహత్ కార్యంలో నన్ను కూడా కలుపుకోవటం నాభాగ్యం.

భారతదేశ ఔన్నత్యానికి సంబంధించి అనేక గ్రంథాలు పరిశీలించి, సేకరించిన దేశ విదేశీయుల ప్రశంసలు ఈ గ్రంథంలో పొందుపరచారు. బ్రిటిష్‌వారు మనదేశాన్ని వశపరచుకొనటానికి వేల ఏళ్ల ముందు నుంచి మనదేశం జ్ఞానఖనిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి నలందా, తక్షశిల విశ్వవిద్యాలయాలు ఎన్నోవేల ఇతర విద్యాలయాలు, గురుకులాలు ప్రపంచానికి జ్ఞానభిక్షను ప్రసాదించాయి.

కొందరు అనుకొంటున్నట్లు, వేదాంత, తర్క తత్త్వ శాస్త్రాల్లోనేకాదు... సాహిత్యంలో, గణితశాస్త్రంలో, వైద్యశాస్త్రంలో, నౌకానిర్మాణంలో, శిల్పచిత్రకళా శాస్త్రాల్లో, విమానశాస్త్రం, రసాయనశాస్త్రం ఒక్కటేంటి... సమస్త శాస్త్రాలకు పుట్టినిల్లుగా

భారతదేశం విలసిల్లింది. "భారతీయ నాగరికత హిమాలయ శిఖరోన్నతంగా శోభించిన వేళ, పాశ్చాత్య దేశ ప్రజలకు వస్త్రధారణపై కూడా అవగాహన లేదు" (The Western Society is painted in blue) అన్నారు స్వామి వివేకానంద!

భారతదేశ ప్రాభవాన్ని ప్రపంచ నలుదిశలా వ్యాపింపజేసిన స్వామీజీ 150 జయంతి ఉత్సవాల సందర్భంగా "భారతీయ ఔన్నత్యం' పుస్తకం ముద్రింపబడటం దైవసంకల్పం. ఈనాటి యువతలో ఆత్మవిస్మృతి కలుగకుండా "భారతీయ ఔన్నత్యం" పుస్తకం తోడ్పడుతుంది. భారతదేశంలో పుట్టినందుకు గర్వించేలా చేస్తుంది. మన ఋషీశ్వరుల యోగదానం గురించి తెలిస్తే వారిలో దేశభక్తి పొంగిపొర్లుతుంది. "పాఠశాలలో చేరిన పిల్లలకు మనం మొదట నేర్పుతోన్న పాఠం మన పూర్వీకులు వానరులని" - (Our ancestors are apes) అంటూ వాపోయేవారు శ్రీ చిన్మయానంద స్వామి. ఈ పుస్తకంలోని ఒక్కో మాటా మన ప్రాచీనుల జ్ఞానసంపదను తేటతెల్లం చేస్తుంది.

నేటి యువత, పాశ్చాత్య జీవన విధానంపట్ల ఆకర్షితులవుతున్నారు. 'శాస్త్రవిజ్ఞానమంతా పాశ్చాత్యుల వరం' అని భావిస్తున్నారు. ఇది సత్యదూరమని పాశ్చాత్యుల మాటలను బట్టి తెలుస్తుంది. "ప్రపంచంలోనే మొదటి చికిత్సా విధానం గురించి తెలియజేసిన భారతీయులకు మనం ఋణపడి వున్నాం" అంటారు - సివిలేజేషన్ ఇన్ ఇండియా (2వ భాగం, 249 పేజీ) లో డా॥ రాయల్.

యూరప్‌లోనే ప్రథమదార్శికుడైన పైథాగరస్, ప్లేటోలు భారతీయులకు కృతజ్ఞులై వుండాలని, ప్రసిద్ధచరిత్రకారుడు మోనియర్ విలియమ్స్ అంటారు.

పైథాగరస్ సిద్ధాంతంగా చలామణి అవుతున్న కర్ణవర్గ సిద్ధాంతం పైథాగరస్ కంటే శతాబ్దాలకు పూర్వమే బోధాయనశుల్బ సూత్రంగా భారతదేశంలో వున్నదే.

'సంస్కృత భాష' ప్రభావం ప్రపంచ భాషల లెన్నింటిలోనో వున్న వాస్తవాన్ని పరిశోధకులు వెలువరిస్తుండటం మనకు గర్వకారణమే.

విశ్వంలోని అన్ని ఖండాలమీద భారతీయ సంస్కృతి తన ముద్రను వేసింది. ఇలాంటి వాస్తవాల్ని యువతకి తెలియజేయడమే ఈ పుస్తక ఉద్దేశ్యం.

నాల్గురకాలవాళ్లు నన్ను ఆరాధిస్తారు "ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీచ..." అని గీతాచార్యులు అన్నట్లుగా భారతదేశంపట్ల నాల్గురకాల వాళ్లు ఆకర్షితులయ్యారని అన్వయించుకోవచ్చు.

వారి వారి దేశాలనుంచి అవమానాలకు గురయ్యి అమానుషంగా తరిమివేయబడి, ప్రాణాలరచేత పెట్టుకుని వచ్చిన యూదులకు, పార్శీలకు, పర్షియన్ క్రైస్తవులకు భారత్ ఆశ్రయం కల్పించింది. ఆర్తితో వచ్చిన వారిని అక్కున చేర్చుకుంది భరతమాత!

భారతదేశం సాధించిన వైజ్ఞానిక, ఆధ్యాత్మిక వైభవాన్ని గురించి విన్న జిజ్ఞాసులైన హ్యూన్‌త్సాంగ్, పాహియాన్ వంటి యాత్రికులు

భారతదేశాన్ని దర్శించారు. ఆశ్చర్యం ప్రకటించారు. వందలాది తాళపత్ర గ్రంథాలను నకలు చేసి తీసుకుని వెళ్లారు. అధ్యయనం చేసిన భారతీయవిద్యపట్ల అచ్చెరవు నొందినవారు, అసూయతో, తమ మత ప్రచారకాంక్షతో కావాలని వక్రీకరించి చెప్పినవారు ఇందులో లేకపోలేదు.

'బంగారుబాతు'గా పేరొంది, అంగళ్ల రత్నాలు అమ్మిన దేశాన్ని అర్థార్థులైన వారెందరో వచ్చి దోచుకున్నారు. మతమౌఢ్యంతో దేవాలయాలు ధ్వంసం చేసి సంపదలను కొల్లకొట్టారు. వందలాది ఒంటెలమీద ధనాన్ని, అమూల్యవిగ్రహాల్ని తరలించారని చరిత్ర చెప్తోంది. కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనం, అనేక దేశాల గ్రంథాలయాల్లో ఈనాటికీ కనిపించే వేలాది తాళపత్రగ్రంథాలు ఇందుకు సాక్ష్యాలు.

ఇక నాల్గవవారు జ్ఞానులు, భారతదేశతత్త్వ శాస్త్రాధ్యయన కాంక్షతో మన యోగులను ఆశ్రయించి జ్ఞానభిక్షను పొందిన అరిస్టాటిల్, ప్లాటో మొదలగు జ్ఞానులు, బ్రిటిష్ పాలనలో ఇక్కడికి అధికారులుగా విచ్చేసిన పాశ్చాత్యులలో కొందరు - జ్ఞాన సంపాదనకై ఆసక్తి చూపిన జర్మన్ ప్రముఖులు ఎందరో భారతజ్ఞాన గంగలో మునకలేసారు. ఈ జ్ఞానులు పరవశించి పలికిన మాటలను మీ ముందు ఉంచుతున్నాము. చదివి స్ఫూర్తి పొందండి!


హైదరాబాదు
12-12-2012

- భ. సుబ్రహ్మణ్య శర్మ

విషయసూచిక

భారతీయ ఔన్నత్యం

ప్రపంచ ప్రముఖుల ప్రణామాలు



Albert Einstein

(1879 - 1955), ప్రపంచ ప్రఖ్యాత జర్మన్ శాస్త్రవేత్త. నోబెల్ బహుమతి గ్రహీత. ఆధునిక భౌతిక శాస్త్రపు అద్భుత సృష్టిగా పరిగణించ బడే సాపేక్ష సిద్ధాంత సృష్టికర్త.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

లెక్కించడం ఎలాగో మాకు నేర్పిన
భారతీయులకు మేం ఎంతో ఋణపడి ఉన్నాం.
ఆ పరిజ్ఞానమే లేకపోతే చెప్పుకోదగిన
ఒక్క వైజ్ఞానిక ఆవిష్కరణ కూడా
సాధ్యమయ్యేది కాదు.

source: **Ignited Minds: Unleashing the Power within India,**
by **A.P.J. Abdul Kalam**

(1888-1965), 20వ శతాబ్దపు అమెరికా దేశానికి చెందిన ప్రసిద్ధ బ్రిటిష్ కవి, వేదాంతి, విమర్శకుడు. 1948లో నోబెల్ బహుమతి గ్రహీత. ఈయన రచించిన 'వేస్ట్ లాండ్' అనే పద్య సంకలనం 20వ శతాబ్దపు ముఖ్యగ్రంథాల్లో ఒకటిగా పరిగణించ బడుతోంది.



T. S. Eliot

టి. యస్. ఇలియట్

భారతీయ దార్శనికులు ప్రవచించిన ఆధ్యాత్మికమర్మాలు ఐరోపా దేశంలోని గొప్ప వేదాంతులను సైతం బడిపిల్లల్లాగ కనబడేటట్లు చేస్తాయి.

* * *

చార్లెస్ లాన్మన్ వద్ద రెండు సంవత్సరాల సంస్కృత భాషాధ్యయనం, జేమ్స్ వూడ్స్ వద్ద ఒక సంవత్సరం పతంజలి యోగ దర్శన అభ్యాసం నన్ను ఒక ఆధ్మాత్మిక చైతన్య స్థితిలో వుంచాయి.

* * *

ఇలియట్ సంస్కృత పరిజ్ఞానం కల్గి వుండటమేకాక ఉపనిషత్తులను, భగవద్గీతను అధ్యయనం చేశాడు.

source: ***After Strange Gods***, TS Eliot



Werner Heisenberg

(1901-76), ప్రఖ్యాత జర్మనీ శాస్త్రజ్ఞుడు 'క్వాంటమ్ మెకానిక్స్' సృష్టికర్త. నోబెల్ బహుమతి గ్రహీత.

వెర్నర్ హైసెన్‌బర్గ్

భారతీయ వేదాంతంపై కొంతమందితో
చేసిన చర్చల ఫలితంగా అప్పటి వరకూ
తికమక పెట్టిన క్వాంటం ఫిజిక్సు
సూత్రాలు నాకు అర్థవంతంగా
కనిపించాయి.

source: http://en.wikiquote.org/wiki/Werner_Heisenberg

(1904-1967), ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త. 'అణుబాంబు పితామహుడు'గా పేరొంది, అణుశాస్త్రంలో గణనీయ పరిశోధనలు చేసినవారు.



Julius R Oppenheimer

జూలియస్ ఆర్. ఒపెన్‌హీమర్

ఆధునిక భౌతిక శాస్త్రంలో పేరు పొందినవీ,
శాస్త్రీయ విజయాలుగా పొంగిపోతున్నవన్నీ
పురాతన హైందవ జ్ఞానం నుండి
స్ఫూర్తి పొందినవే. పునర్నిర్మించినవే.

జూలై 16, 1945 లో జరిపిన తొలి ఆటంబాంబు పరీక్షతర్వాత ఇతడు ఉద్వేగంతో గీతలోని ఈ రెండు శ్లోకభాగాలను ఉదహరించాడు.

1. **దివి సూర్య సహస్రస్య భవేద్యుగపదుత్థితా ... (గీత 11-12)**
   ఆ మహాత్ముని కాంతి వెయ్యి సూర్యుల కాంతి
   ఒకే సమయంలో ఆకాశ మధ్యంలో ప్రసరిస్తే ఎలా ఉంటుందో అలాఉంది.
2. **"కాలోస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో - (గీత 11-32)**
   నేను లోకాలను సంహరించటానికి ఉద్యమిస్తున్న కాలుడను.
   లోకక్షయం చేయడానికి విజృంభిస్తున్నాను.

source: The Tao of Physics - by Fritjof Capra



(1887-1961), 20 వ శతాబ్దపు ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త. 'వేవ్‌మెకానిక్స్' సృష్టికర్త. నోబెల్ బహుమతి గ్రహీత.

Erwin Schrödinger

ఎర్విన్ ష్రోడింగర్

పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రానికి వున్న ఆధ్యాత్మిక రక్తహీనత నుంచి కాపాడడానికి తూర్పు నుంచి పడమర దేశాలకు రక్తమార్పిడి జరగాలి.

source: **Long Walk to Enlightenment** by **Dr. Thillayvel Naidoo**

* * *

చైతన్యం బహువిధమని భావించిన పాశ్చాత్య భావాల సంఘర్షణకు స్వస్తి పలకడానికి అందుబాటులో ఉన్న ఏకైక ప్రాచీన జ్ఞాననిధి ఉపనిషత్తులు.

source: http://canalhypatia-pensamientosciencia.blogspot.com/2009/03/fritjof-capra.html

Schrodinger was deeply influenced by the philosophical wisdom of the East. He read widely and thought deeply the teachings of Hindu scriptures. He was particularly fascinated by Vedanta and Upanishads. He also wrote about 'The Basic view of Vedanta' by expounding Sankara's version of advaita and non-dualism.

(1694-1774), ఎంతో ప్రసిద్ధి చెందిన ఫ్రెంచి రచయిత, తత్త్వవేత్త! చరిత్రకారుడు, వ్యాసరచయిత, వేదాంతి. ఫ్రెంచి విప్లవంలో ముందున్న వ్యక్తి.



Francois M. Volt

ఫ్రాంకా ఎమ్. వాల్టైర్

ఖగోళ, భౌతిక, ఆధ్యాత్మిక మొదలైన శాస్త్రాలు మనకు గంగాతీరం నుండే లభించాయనేది నిశ్చయం.

source: ***The Invasion That Never Was*** - by **Michel Danino and Sujata Nahar**

* * *

కనీసం 2500 సంవత్సరాలకు పూర్వం గ్రీకు శాస్త్రజ్ఞుడు పైథాగరస్, జ్యామితి శాస్త్రాన్ని నేర్చుకునేందుకు సమోస్ నుంచి గంగా తీరానికి వెళ్ళాడు. యూరప్‌లో ఆ కాలానికే వేద విజ్ఞానం ప్రసిద్ధి చెంది ఉండకపోతే అతడు అంత శ్రమకోర్చి యాత్ర చేసి ఉండేవాడు కాదు.

source: ***Empire of the Soul: Some Journeys into India*** - by **Paul Williams Robert**



Mark Twain

(1835-1910), ప్రసిద్ధ అమెరికన్ హాస్య, వ్యంగ్య రచయిత. ఉపన్యాసకుడు.

మార్క్ ట్వైన్

భారతదేశం మతాలకు నిలయం. మానవజాతికి తొలి ఊయల. భాషలకు పుట్టినిల్లు. ఇతిహాసాలకు అమ్మమ్మ. సంప్రదాయాలకు అమ్మలగన్న అమ్మ. భారత్ - సర్వమానవులు ఒక్కసారైనా దర్శించాలని ఉబలాట పడే నేల - ఒక్కసారి ఆ కోరిక తీరితే మిగిలిన ప్రపంచం వారికి తృణప్రాయమే!

Source: ***Mark Twain on the lecture circuit,*** by **Paul Fatout**

* * *

మానవుల చరిత్రకు చెందిన అమూల్యమైన విశేషాలు, పరిజ్ఞానం భారతదేశంలో నిక్షిప్తమై వున్నాయి.

source: ***The Dragon and the elephant: China, India and the new world order,*** by **David Smith**



Jawaharlal Nehru

(1889-1964), భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించారు. పండితుడు. రచయిత. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి.

జవహర్‌లాల్ నెహ్రూ

ఉత్కృష్టమైన మన సాంస్కృతిక వారసత్వం
నాకు గర్వకారణం.
అది భూత, వర్తమాన భవిష్యత్తులలో మనదే.
అతి ప్రాచీనకాలంలో చరిత్ర వికసించిన కాలం నుండి,
నేటి వరకు వస్తున్న అవిచ్ఛిన్న పరంపరలో
అందరి మాదిరి నాకూ ఒక స్థానం ఉంది.

* * *

మానవ ఆధ్యాత్మిక జీవనలక్ష్యాల గురించి భగవద్గీత
ముఖ్యంగా చర్చిస్తుంది. మన జీవితంలోని విధులు,
బాధ్యతల సక్రమ నిర్వహణలకు తగిన సూచనలిస్తుంది.
ప్రపంచ ఆధ్మాత్మిక స్వభావాన్ని, లక్ష్యాన్ని దృష్టిలో
వుంచుకొని ఆ సూచనలుంటాయి.

Source: The India I Love by Marie-Simone Renou



Ralph Waldo Emerson

(1803–1882), ప్రముఖ అమెరికా రచయిత, వ్యాసకర్త, ఉపన్యాసకుడు, యూనిటేరియను సేవకుడు. 19వ శతాబ్దపు మధ్యభాగమున బయల్దేరిన 'పారమార్థిక' ఉద్యమ ప్రచారకుల్లో ఆద్యుడు.

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

వేదాలు నన్ను విడవక వెంటాడుతాయి. వాటిలో నేను శాశ్వత సమాధానం, అంతులేని బలం, ఎడతెగని శాంతి కనుగొన్నాను.

A great writer Thomas Carlyle to Emerson :"*This (Bhagavad Gita) is a most inspiring book; it has brought comfort and consolation in my life—I hope it will do the same to you. Read it.*"



Queen Fredricka

(1917-1981), భారతదేశ సాహిత్యము, ఆధ్యాత్మికతో ఎంతో స్ఫూర్తి పొందిన గ్రీకు పరిశోధకురాలు. గ్రీకు రాజు కింగ్‌పాల్ భార్య.

క్వీన్ ఫ్రెడ్రికా

భారతీయులారా! మీ జ్ఞానసంపదను చూస్తే నాకు అసూయ కలుగుతోంది. నేను పుట్టింది గ్రీస్‌లోనైనా, నా ఆత్మ మాత్రం భారతదేశంలోనే ఉంది.

source: A Newsletter of the Kanchi Kamakoti Center of California and From the new physics to Hinduism

* * *

భౌతికశాస్త్రంలో ఉన్నతస్థాయి పరిశోధనలు చేస్తున్నప్పుడు నాలో ఆధ్యాత్మిక జిజ్ఞాస కలిగింది. ఆదిశంకరుల అద్వైత సిద్ధాంతాన్ని నా జీవితతత్వంగా, నేను పరిశోధిస్తున్న విజ్ఞానశాస్త్ర తత్వంగా ఆమోదించడానికి అది దారితీసింది.

source: http://en.wikiquote.org/wiki/Hinduism



(1788–1860), ప్రముఖ జర్మను తత్వవేత్త. ఐన్‌స్టీన్, కార్ల్‌జంగ్, ఎర్విన్, ఫ్రాయిడ్, ఓటోరాంకే వంటి ఎందరో పాశ్చాత్య మేధావులను ఇతని రచనలు ప్రభావితం చేసాయి.

Arthur Schopenhauer

ఆర్థర్ షోపెన్‌హోవర్

ఉపనిషత్తులు అత్యున్నత జ్ఞాన నిధులు.
యావత్ ప్రపంచంలో అత్యంత ప్రయోజనకరమైనదీ
ఔన్నత్యాన్ని కలిగించేదీ ఉపనిషత్తుల
అధ్యయనం తప్ప మరొకటి లేదు.
అది నా జీవితానికి ఓదార్పు,
నా మరణానికి ఊరట.

source: ***Autobiography of a Yogi - by Paramhansa Yogananda***



John Archibald Wheel

(1911-2008) - ప్రసిద్ధ అమెరికను. భౌతిక శాస్త్రవేత్త. అనేక వైజ్ఞానిక పుస్తకాలను రచించారు. 'బ్లాక్‌హోల్' అనే పదాన్ని సృష్టించారు. ఐన్‌స్టీన్ అధిష్ఠించిన స్థానాన్ని వీలర్ చేపట్టారు.

జాన్ ఆర్చిబాల్డ్ వీలర్

తూర్పుదేశపు మేధావులకు అన్నివిషయాలు తెల్సునని నా భావన - వారి పరిష్కార మార్గాలను మా భాషలోకి అనువదించుకోగల్గితే మా సందేహాలన్నింటికి జవాబు లభిస్తుంది.

* * *

ష్రోడింగర్, నీల్స్‌బోర్, ఓపెన్‌హైమర్ వంటి ప్రఖ్యాతులు ఉపనిషత్తులను అధ్యయనం చేసినవిద్వాంసులు కావటం ఆశ్చర్యకరం!

* * *

భారతదేశపు లోతైన తత్త్వచింతన (దర్శనాలు) గ్రీసుకు చేరి, అక్కడి నుంచి ఆధునిక వేదాంతాల్లోకి ఎలా ప్రవేశించిందీ ఎవరైనా పరిశోధించి తేల్చితే బావుంటుంది.

source: *Uncommon Wisdom* by Fritjof Capra



Jean-Sylvain Bailly

(1736–93), ప్రఖ్యాత ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు. 'హేలీ' తోకచుక్క గమన పరిశోధనలో ఆద్యుడు.

జీన్ సిల్వైన్ బెయిలీ

భారతీయ ఖగోళశాస్త్రం అన్నిటికంటే పురాతనం. ఈజిప్టు, గ్రీక్, రోమనులు, చివరికి యూదులు కూడాఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని భారతీయులనుండే నేర్చుకొన్నారు.

source: **The Secret of doctrine, Volume 3** by **Helena Petrovna Blavatsky**

* * *

4500 సంవత్సరాలకు పూర్వమే హిందువులు నక్షత్ర చలనాన్ని లెక్కగట్టారు. వారి లెక్కకు, ఆధునికులైన డా॥ కాసినీ, డా॥ మేయర్‌ల లెక్కకు మధ్య ఒక్కనిముషం కూడా తేడాలేదు.

source: ***World as Seen under the Lens of a Scientist*** by **Vithal Shetty, Dr. Vithal B Shetty**



(1770-1831) జర్మనీకి చెందిన గొప్ప తత్వవేత్త, రచయిత. యూరోపియను తత్వశాస్త్రంలో విప్లవం తెచ్చిన వ్యక్తి.

Friedrich Hegel

ఫ్రెడ్రిచ్ హెగెల్

భారత్ ఒక స్వప్నభూమి. భారతీయులు స్వాప్నికులు - వాళ్లు మానవ పరమార్థమైన ఆనందం గురించి కలలు కంటారు. ఈ లక్షణం భారతీయులను ప్రపంచంలో ఇతర దేశస్తులను మించిన చారిత్రక సృజనాత్మకత కలవారుగా చేసింది. దానినుంచే వారి పురాణగాథలు, మతసిద్ధాంతాలు, సంగీతం, నాట్యం, వైవిధ్యభరితమైన కట్టడాలు నిర్మించిన వాస్తుశాస్త్రం పుట్టాయి.

* * *

భార తీయ సాహిత్య భాండాగారంతో పరిచయం చేసుకున్న ఎవరికైనా కొట్టవచ్చినట్లు కనపడేది వాళ్ళ మేధో ఆవిష్కరణలు, ప్రగాఢమైన భావనల ఫలాలు!

source: *A Survey of Hinduism* - by Klaus K. Klostermaier



Frederich von Schlegel

(1772–1829), జర్మన్ రచయిత, విమర్శకుడు, తత్వవేత్త, భాషా శాస్త్రజ్ఞుడు, జర్మన్ రొమాంటిసిజం ఆద్యుల్లో ఒకడు. భారత - యూరోపియన్ భాషలపై తులనాత్మక పరిశోధన చేసిన శాస్త్రజ్ఞుడు.

ఫ్రెడరిక్ వాన్ ష్లెగల్

ప్రపంచములో మరి ఏ ఇతర భాషకి, ఆఖరికి గ్రీక్ భాషకీ కూడా, లేని స్పష్టత, ఖచ్చితమయిన తాత్వికత సంస్కృత భాషకి ఉంది. సమస్త శాస్త్రజ్ఞానాలకీ భారతదేశము మూలము, భారత్ మేధోపరంగా, మతపరంగా, రాజకీయంగా ఉన్నతమయినదే. భారత్ ముందర గ్రీక్ వారసత్వం కూడా వెల వెల పోతుంది.

source: ***Arise, O India*** - by **Francois Gautier**



William Butler Yeats

(1865–1939), గొప్ప ఐరిష్ కవి, నాటకకర్త, వ్యాసకర్త. వాఙ్మయంలో నోబెల్ బహుమతి గ్రహీత. దశోపనిషత్తులను ఆంగ్లంలోకి అనువదించుటతో పాటు ఎన్నో ఇతర గ్రంథాలకు అనువాదకుడు.

విలియం బట్లర్ ఈట్స్

భారతీయ వేదాంతంతో నాకు కలిగిన తొలి పరిచయంలోనే నా ఊహలు సరైనవనీ, తర్కబద్ధమైనవనీ, అవధులు లేనివనీ నాకు అనిపించాయి.

source: *India and World Civilization* - by D. P. Singhal



Erwin Schrödinger

(1887-1961) 20వ శతాబ్దపు చాలా గొప్ప భౌతిక వైజ్ఞానిక శాస్త్రవేత్త. ఆయన కనిపెట్టిన వేవ్ మెకానిక్స్‌కి నోబెల్ బహుమతి పొందారు.

ఎర్విన్ ష్రోడింగర్

'నిర్వాణం' అంటే చిదానందస్థితి. అది జీవునికి సంబంధించినది కాదు.

* * *

జీవపరమాత్మల భిన్నత్వం ఓ మిథ్య.
సత్కర్మలను ఆచరించటం మానవలక్ష్యం కావాలి.
కర్మఫలం మరణించాక కూడా
వెంట వుంటుంది.

In his scientific exploration of ***Quantum Mechanics***, the Upanishad became Schroedinger's core source of knowledge and guidance. His world acclaimed book, '***What is Life***' stands testimony to that. And this very book later was also credited by the Molecular biologist Dr. Francis Crick for his key insight that paved way for his revolutionary discovery of DNA code.

source: *What is life? the physical aspect of the living cell & Mind and matter* - by Erwin Schrodinger

(1885-1962), డెన్మార్క్ దేశపు అణుశాస్త్రవేత్త. అణునిర్మాణంపై, క్వాంటం మెకానిక్స్‌పై ప్రాథమిక పరిశోధన జరిపిన మేధావి. 1922లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. ఇతని పేరిట 'బోరథీరి', బోర్ మాగ్నెటన్ ప్రసిద్ధి పొందాయి.



Niels Bohr

నీల్స్‌బోర్

నా సందేహాలకు సమాధానాలకోసం నేను ఉపనిషత్తులను ఆశ్రయిస్తాను.

source: *Indian Conquests of the Mind* - by **Saibal Gupta**



Friedrich Hegel

(1770-1831), జర్మనీ దేశానికి చెందిన ప్రఖ్యాత వేదాంతి. రచయిత. చారిత్రాత్మక ఆదర్శపూరితమైన మొత్తము సత్యాన్ని ఒకే మూసలో సహేతుకంగా లెక్కగట్టి చెప్పగలిగే ఆయన రచనా పాటవం యూరపు దేశ వేదాంతానికి దిశానిర్దేశనం చేసింది.

ఫ్రెడరిక్ హెగెల్

జ్ఞానం కోసం సమీపించవలసిన దేశంగా భారత్ ప్రపంచ చరిత్రలో ఒక ప్రత్యేక ఒరవడిని సృష్టించుకొంది.



(1915 - 1973), 20వ శతాబ్దపు ఆంగ్ల దార్శనికుడు, ప్రఖ్యాత రచయితల్లో ఒకరు.

Alan Watts

అలన్ వాట్స్

పాశ్చాత్య నాగరికత సాపేక్ష సిద్ధాంతాన్ని కనుక్కొని దాన్ని అణుబాంబు తయారీకి ఉపయోగించింది. అయితే, భారత నాగరికత మాత్రం దాన్ని చైతన్యంయొక్క నూతన స్థితులను వృద్ధి చేయడానికి ఉపయోగించడం గమనించ తగినది.

source: *The Legacy of Asia and Western Man* - by Alan Watts

* * *

సాపేక్ష సిద్ధాంతం భారతీయ దార్శనికులకు కొత్తకాదు, కాలగణనలో వేలాదికల్పాల గురించి ఆలోచించగల ప్రజలకు కాంతి సంవత్సరం అశ్చర్యజనకం కాదుకదా!

(ఒక కల్పము సుమారు 43,20,000 సంవత్సరాలు)



(1939-), ప్రసిద్ధ అమెరికను. సైద్ధాంతిక భౌతిక శాస్త్రజ్ఞుడు. క్వాంటంఫిజిక్సు - ఖగోళశాస్త్రం, చేతనల మీద ప్రజారంజక గ్రంథాలు రచించారు.

Jack Sarfatti

జాక్ సర్ఫటి

నా ఉద్దేశ్యంలో జనరల్ రెలెటివిటి,
క్వాంటం సిద్ధాంతం అనేవి వైశ్విక చేతనకు
సంబంధించిన ఒక లోతైన సిద్ధాంతానికి
రెండు పూరకాలు. భారతదేశపు
సాంఖ్యతత్వంలో చెప్పిన మహత్ లేక
వైశ్విక చేతన సమస్త సృష్టికి మూలం.

source: **Mysticism and the newy Physics** by **Michael Talbot**



(1861-1947), ప్రఖ్యాత బ్రిటిష్ తత్త్వవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు, బెర్ట్రాండ్ రస్సెల్‌తో కలసి 'ప్రిన్సిపియామేథమెటికా' అనే గ్రంథాన్ని వ్రాసారు.



Alfred North Whitehead

ఆల్ఫ్రెడ్ నార్త్ వైట్‌హెడ్

నేడు విస్తరిస్తున్న విజ్ఞానశాస్త్రం కూడా
ప్రాచీన భారతీయ ఋషుల ధీశక్తిని అధిగమించలేదు.
నేటి అత్యున్నత స్థాయికి చెందిన సైన్సు గతంలో
ఎన్నడూ లేనంతగా వేదాంతానికి దగ్గరవుతోంది.
వేదాంతం మానవమేధ ఆలోచించగల్గిన
అద్భుతమైన శాస్త్రవిజ్ఞానం.

source: ***Essays on World Religion*** - by **Huston Smith**



Fritjof Capra

(1939-). ప్రముఖ అమెరికా భౌతిక శాస్త్రవేత్త. అమెరికాలోని సెంటర్ ఫర్ ఎకో లిటరసీ వ్యవస్థాపక సంచాలకులు. ఇతను రచించిన 'ది టావో ఆఫ్ ఫిజిక్స్' ప్రపంచ ప్రసిద్ధి చెందింది.

ఫ్రిట్జాఫ్ కాప్రా

20వ శతాబ్దంలో భౌతిక శాస్త్ర పునాదులు అనదగిన క్వాంటం సిద్ధాంతం, సాపేక్ష సిద్ధాంతం - ఈ రెండూ కూడా హిందువులు, బౌద్ధులు ఈ ప్రపంచాన్ని చూసే తీరులో చూడమని మనను నిర్దేశిస్తాయి.

source: ***The Tao of Physics: An Exploration of the Parallels Between Modern Physics and Eastern Mysticism*** - by **Fritjof Capra**



(1866-1946), ప్రముఖ ఆంగ్ల రచయిత, పాత్రికేయుడు. సామాజిక శాస్త్రవేత్త. సైన్సు ఆధారిత కథలు వ్రాయటంలో నేర్పరి.

H. G. Wells

హెచ్ జి. వెల్స్

భారత్‌చరిత్ర చాలా శతాబ్దాల వరకూ ఇతర దేశాల చరిత్ర కంటే ఆనందమయంగా, తక్కువ ఉగ్రతతో, స్వాప్నికంగా గడిచింది. ఈ ప్రోత్సాహకర పరిస్థితులలో భారతీయులు తమదైన చింతనాపూర్ణమైన, శాంతమైన వ్యక్తిత్వాన్ని రూపొందించుకున్నారు. భారత్‌వంటి తాత్వికులతో నిండిన దేశం మరెక్కడా కానరాదు.

source: ***The Outline of History*** - by **H. G. Wells**

* * *

హిందూత్వంలో సహనం ఒక విధానం మాత్రమే కాదు శ్రద్ధాపూర్వకంగా నమ్మిన సిద్ధాంతం.

source: ***Encyclopaedia of Hinduism*** by **Sunil Sehgal**



Herman Hesse

(1877-1962), జర్మనీలో పుట్టిన స్విస్ కవి. నవలాకారుడు. 1946లో సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందాడు. ఇతను రచించిన 'సిద్ధార్థ', ది గ్లాస్ బీడ్ గేమ్ భారతీయ వేదాంత అధ్యయన ప్రభావంతో వ్రాసినవే.

హెర్మన్ హెస్

భారతదేశం కేవలం ఒక నైసర్గిక స్వరూపదేశం మాత్రమే కాదు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా చైతన్య ఆత్మ శక్తులన్నీ క్రోడీకరించి వున్న అద్భుత కేంద్రం.

source: **Hermann Hesses: a collection of Criticism**

* * *

జీవిత సారాన్ని సౌందర్యవంతంగా ఆవిష్కరించడమే భగవద్గీతలో వున్న అద్భుత విషయం. అది తాత్వికతను ఆరాధనగా వికసింపచేసింది.

source: **Sacred Jewels of Yoga: Wisdom from India's Beloved Scriptures, Teachers,** by **Dave DeLuca**



Henry David Thore

(1817-1862), ప్రముఖ అమెరికన్ వేదాంతి, రచయిత, సామాజిక విమర్శకుడు, లియోటాల్‌స్టాయ్, మహాత్మాగాంధీ, మార్టిన్ లూథర్ కింగ్‌లను ప్రభావితం చేసిన వేదాంతి.

హెన్రీ డేవిడ్ థోరో

ప్రతి ఉషోదయవేళలో నేను నా మేధస్సును అద్భుతమైన, విశ్వభరితమైన భగవద్గీతా వేదాంతంతో స్నానం చేయిస్తాను. భగవద్గీతతో పోల్చితే మన ఆధునిక సాహిత్యం అర్భకంగాను, పేలవంగాను ఉంటుంది.

source: The Writings of Henry D. Thoreau : Walden



Ella Wheeler Wilcox

(1850-1919). ప్రముఖ అమెరికన్ దేశ పాత్రికేయురాలు, అమెరికాలో 20వ శతాబ్దంలో రోసిక్రూసియన్ ఉద్యమకర్త. "పొయమ్స్ అండ్ పాషన్" అనే ఈమె రచన సుప్రసిద్ధం.

ఎల్లా వీలర్ విల్‌కాక్స్

వేదభూమి ఐన భారతదేశంలో ధర్మబద్ధమైన జీవితాన్ని ప్రబోధించే మతపరమైన సిద్ధాంతాలకే కాదు, శాస్త్ర విజ్ఞానం నిరూపించిన అంశాలు కూడా ఉన్నాయి. విద్యుత్తు, రేడియం, ఎలక్ట్రానిక్స్, గాలిపడవల నిర్మాణం, వేద ఋషులకు తెలుసు.




(1749-1832), ప్రముఖ జర్మన్ కవి, నాటకకర్త, జర్మన్ తత్వవేత్త. జర్మన్ సాహిత్యానికి పితామహునిగా ప్రసిద్ధుడు.

Johann Wolfgang von Goe

జొహాన్ వుల్ఫ్‌గాంగ్ గెథే

నేను మొదటసారిగా కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలాన్ని చూసినప్పుడు అది నన్నెంతగా ఆకట్టుకుందంటే దాన్ని పూర్తిగా చదవకుండా ఉండలేకపోయాను. దాదాపు అసంభవమని తెలిసి కూడా దాన్ని ఏదో ఒకవిధంగా జర్మన్ నాటకరంగం మీదికి తీసుకురావాలని ఉవ్విళ్ళూరాను. నా ప్రయత్నమైతే సఫలం కాలేదు గాని ఆ ప్రయత్నంలో ఈ అమూల్య గ్రంథంతో నాకున్న పరిచయం పెరిగింది. ఈ దశలో నేను దాన్ని ఎంతగా చదివానంటే ముప్పైఏళ్ళపాటు ఇంగ్లీషు, జర్మను అనువాదాల కేసి చూడలేదు.గతంలో ఆ గ్రంథం నామీద ఎంత గాఢముద్ర వేసిందో నాకు ఇప్పుడిప్పుడే అర్థమౌతోంది.

కాళిదాసు రచించిన 'శకుంతల' నాటకాన్ని విలియమ్‌జోన్స్ ఆంగ్లంలోకి అనువదించారు. దానినే జార్జిఫోస్టర్ 'జర్మనీ'లోకి తర్జుమా చేసారు.



Aldous Huxley

(**1894-1963**), ఆంగ్ల నవలా రచయిత, విమర్శకుడు, తాత్వికుడు. ఇతని నవలలు జార్జ్ ఆర్వెల్, హూస్టన్ స్మిత్‌వంటి ఎందరో రచయితలను ప్రభావితం చేసాయి.

ఆల్డస్ హక్స్‌లీ

మానవజాతికి విలువను సమకూర్చే ఆధ్యాత్మిక పరిణామానికి సమర్థవంతమైన వ్యక్తీకరణ భగవద్గీత. ప్రపంచచరిత్రలో ఆధ్మాత్మిక భావాలను ఒక్కచోట సమర్థవంతంగా, సంపూర్ణంగా వ్యక్తంచేసిన గొప్ప గ్రంథాల్లో ఒకటి.

source: **Sacred Jewels of Yoga** by **Dave DeLuca**

* * *

తత్వమసి అనే మహావాక్యం చిరంతన తత్వానికి సంక్షిప్త వ్యక్తీకరణ - జీవాత్మ పరమాత్మ ఒక్కటే! తన స్వస్వరూపాన్ని తెలిపే ఈ సత్యాన్ని తెలుసుకోవడమే మానవుడి అంతిమ లక్ష్యం.

source: **The Complete Idiot's Guide to Hinduism** by **Linda Johnsen**



Nancy Wilson Ross

(1901-1986), విద్వాంసురాలు.
అనేక గ్రంథాలు రచించారు.

నాన్సీ విల్సన్ రాస్

భారతీయుల కాల సిద్ధాంతం మన సిద్ధాంతం వలె సరళరేఖ వంటిదికాదు. అంటే భూతకాలం నుంచి వర్తమానానికి, వర్తమానం నుంచి భవిష్యత్తుకు సరళరేఖ మాదిరిగా సాగదు. ఈ విశ్వం వ్యాకోచసంకోచాలకు గురి అవుతూ ఉంటుంది అనే సత్యాన్ని వారి సిద్ధాంతం పెద్ద మానసిక అలజడి లేకుండా స్వీకరించి ఇముడ్చుకోగలిగింది. ఈ వైశ్విక సిద్ధాంతాన్ని ఆధునిక వైజ్ఞానికులు ఇటీవలే ప్రతిపాదించారు. హిందూ వైశ్విక శాస్త్రం ప్రకారం ఈ ప్రపంచమంతా నిర్ణీత వ్యవధిలో ఆది, అంతము లేని బ్రహ్మములో కలిసిపోతూ ఉంటుంది. అలా సుదీర్ఘ సుషుప్తస్థితిలో ఉన్న బ్రహ్మనుంచి, అనేక యుగాల తరువాత తిరిగి మరొక జగత్తు వ్యక్తమౌతుంది. బ్రహ్మము యొక్క లీల ఐన ఈ నిద్ర-మెలకువలు, లేక సంకోచ వ్యాకోచాలు హిందూ వైశ్విక శాస్త్రంలో ఏనాటినుంచో ఉండగా ఇటీవలి కాలంలో బ్రిటిష సైంటిఫిక్ జర్నల్‌లో ప్రొఫెసర్ ఫ్రెడ్‌హోయ్లే అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు ఆధునిక పరిభాషలో ఒక వ్యాసం వ్రాశారు.

source: *Three Ways of Asian Wisdom* – by Nancy Wilson Ross



Nancy Wilson Ross

(1901-1986), విద్వాంసురాలు.
అనేక గ్రంథాలు రచించారు.

నాన్సీ విల్సన్ రాస్

భారతీయుల కాల సిద్ధాంతం మన సిద్ధాంతం వలె సరళరేఖ వంటిదికాదు. అంటే భూతకాలం నుంచి వర్తమానానికి, వర్తమానం నుంచి భవిష్యత్తుకు సరళరేఖ మాదిరిగా సాగదు. ఈ విశ్వం వ్యాకోచసంకోచాలకు గురి అవుతూ ఉంటుంది అనే సత్యాన్ని వారి సిద్ధాంతం పెద్ద మానసిక అలజడి లేకుండా స్వీకరించి ఇముడ్చుకోగలిగింది. ఈ వైశ్విక సిద్ధాంతాన్ని ఆధునిక వైజ్ఞానికులు ఇటీవలే ప్రతిపాదించారు. హిందూ వైశ్విక శాస్త్రం ప్రకారం ఈ ప్రపంచమంతా నిర్ణీత వ్యవధిలో ఆది, అంతము లేని బ్రహ్మములో కలిసిపోతూ ఉంటుంది. అలా సుదీర్ఘ సుప్తస్థితిలో ఉన్న బ్రహ్మనుంచి, అనేక యుగాల తరువాత తిరిగి మరొక జగత్తు వ్యక్తమౌతుంది. బ్రహ్మము యొక్క లీల అన ఈ నిద్ర-మెలకువలు, లేక సంకోచ వ్యాకోచాలు హిందూ వైశ్విక శాస్త్రంలో ఏనాటినుంచో ఉండగా ఇటీవలి కాలంలో బ్రిటిష సైంటిఫిక్ జర్నల్‌లో ప్రొఫెసర్ ఫ్రెడ్‌హోలే అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు ఆధునిక పరిభాషలో ఒక వ్యాసం వ్రాశారు.

Source: *Three Ways of Asian Wisdom* – by Nancy Wilson Ross



Dr. Carl Sagan

(1934-1996), ప్రముఖ అమెరికా ఖగోళ శాస్త్రవేత్త, పలు శాస్త్రవిజ్ఞాన పుస్తకాలను రచించారు. ఇతను రచించిన 'కాస్మోస్' అనే ప్రసిద్ధ గ్రంథాన్ని టి.వి. సీరియల్‌గా చేసారు.

కార్ల్ సాగన్

ప్రపంచ మతాల్లో హిందూమతం ఒక్కటే ఈ విశ్వం ఓ జననమరణాల చక్రంగా వర్ణించింది. ఆధునిక వైజ్ఞానిక వైశ్విక శాస్త్రంలో చెప్పిన కాల పరిమాణాలకు సమానంగా కాలంగురించి చెప్పినది ఒక్క హిందూ మతమే. ఈ (హిందూ) కాల పరిమాణాలు సామాన్య మానవుడు లెక్కించే పగలు, రాత్రితో కూడిన రోజు నుంచి, బ్రహ్మయొక్క పగలు రాత్రి వరకూ (అంటే 8.64 బిలియన్ సం॥లు) సూర్యుడు, భూమి వయస్సుల కంటె ఎక్కువగాను బిగ్‌బాంగ్ సిద్ధాంతం ప్రకారం విశ్వం ఏర్పడిన సమయంలో సగంగాను మనం గుర్తించవచ్చు.

source: **Cosmos** by Dr **Carl Sagan**, Random House, New York

(1863-1902) స్వామి వివేకానంద మహా యోగి, వేదాంతి, అద్భుతమైన ఆధునిక యుగ ప్రవక్త. నికోల టెస్ల, రోమన్ రోలాండ్, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, ఎల్లా వీలర్ విల్కాక్స్, జాన్ హెన్రీ రైట్ లాంటి మహామహులను ప్రభావితం చేసిన మహా వ్యక్తి.



Swami Vivekananda

వివేకానంద

వెల్లువలా వచ్చి పడుతున్న ఆధునిక విజ్ఞానపు ఆవిష్కరణలు మనలను ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నాయి. కాని నిజానికి ఇవన్నీ భారతీయ ఋషులు ప్రాచీన యుగాలలో జరిపిన ఆవిష్కరణల పునరుక్తి మాత్రమే. కాకపోతే ఆధునిక విజ్ఞానం పదార్థ పరిభాషలో చెప్పింది. ఉష్ణం, అయస్కాంత తత్వం, విద్యుత్ మొదలైనవి ఒకేశక్తికి ప్రతిరూపాలని ఇటీవలే కనుగొన్నారు. కాని అది వేదసంహితలలోనే కనిపిస్తుంది.

source: *The complete works of Swami Vivekananda*



Georges Ifrah

(1947-), ప్రసిద్ధిగాంచిన ఫ్రెంచ్ దేశపు గణిత చరిత్రకారుడు. ఆయన రాసిన "ది యూనివర్సిల్ హిస్టరీ ఆఫ్ నంబర్స్" అనే గ్రంథము చాలా ప్రసిద్ధి గాంచినది

జార్జి ఇఫ్రా

కేవలం సంఖ్యాశాస్త్రంలోనే కాదు. అంకెల గురించిన స్పష్టమైన కల్పనని ఇచ్చి, తద్వారా గణితశాస్త్రాన్ని మౌలికమైన విజ్ఞానశాస్త్రాలను శీఘ్రగతిని అభివృద్ధి చేయటానికి భారతీయ విద్వాంసులు ఎంతో తోడ్పడ్డారు. వీరి పరిశోధనలకు ఎంతోకాలం, ఎంతో ఆలోచనాశక్తి వినియోగం అయివుండవచ్చు.

source: ***The Universal History of Numbers*** - by **Georges Ifrah**



Romain Rolland

(1866-1944), ప్రముఖ ఫ్రెంచ్ రచయిత, నాటకకర్త, విమర్శకుడు, చరిత్రకారుడు, నోబెల్ పురస్కార గ్రహీత. రామకృష్ణ పరమహంసచే ప్రభావితులయ్యారు. వివేకానంద జీవితచరిత్రను అందించారు.

రోమా రోలా

హిందువుల మత విశ్వాసం, వైజ్ఞానిక సూత్రాలను ఎన్నడూ వ్యతిరేకించలేదు. మతవిశ్వాసం వారి బోధనలకు ముఖ్యమైన నియమంగా కూడా చెప్పలేదు. అలాగే నాస్తికులు, అజ్ఞానులు కూడా తమ తర్కబద్ధమైన మార్గాల ద్వారా సత్యాన్ని సాధించవచ్చుననీ చెప్పబడింది.

source: *Vivekananda*, by Romain Rolland



Henrich Heine

(1797-1856), ప్రముఖ జర్మన్ రచయిత, పాత్రికేయుడు, రొమాంటిక్ కవి.

హెన్రిచ్ హీన్

భారత దేశంలోని విలువైన ప్రకృతి వనరుల్ని
పోర్చుగీసువారు, దచ్‌వారు, ఆంగ్లేయులు
ప్రతియేడూ ఓడలకు ఓడలు
తరలించుకొనిపోతుంటే మేం జర్మనీయులం
అలా చూస్తూ కూర్చున్నాం.
మాక్కూడా భారతదేశ నిధులను
తరలించుకుపోవాలనే ఉంది. కానీ మా (జర్మనుల) ఆసక్తి,
దృష్టి భారతదేశ ఆధ్యాత్మిక జ్ఞానసంపద మీదే ఉంది.

source: *India and World Civilization* - by D. P. Singhal

(1862-1949), బెల్జియం దేశపు గొప్ప నాటకకర్త, కవి మరియు ఉపన్యాసకర్త. ఆయన ఫ్రెంచ్ భాషలో వ్రాసేవారు. 1911లో ఆయన సాహిత్యమునకు నోబెల్ పురస్కారము లభించినది. ఆయన వ్రాసిన "బ్లూ బర్డ్" రెండుసార్లు సినిమాగా రూపొందింది.



Count Maurice Maeterlinck

కౌంట్ మాగ్నస్ మాటర్‌లింక్

డార్విన్ ప్రతిపాదిత జీవపరిణామ సిద్ధాంతం భారత్‌లో ఆరువేల సంవత్సరాల క్రితమే ఆలోచించబడింది.

* * *

ఐన్‌స్టీన్ సిద్ధాంతం ఈథర్‌ని అంగీకరించలేదు. చైతన్యవంతమైన శక్తి (ఉదాహరణకి) కాంతి ఖాళీ ప్రదేశం గుండా స్వతంత్రంగా ప్రసరిస్తుందని ఆయన చెప్పారు.

* * *

కాని సైన్సు చెప్పిన ఈథరు అచ్చంగా హిందువుల ఆకాశం కాదు. ఆకాశం ఈథరుకన్నా సూక్ష్మమైనది. ఒకవిధంగా చెప్పాలంటే అది ఒక ఆధ్యాత్మిక (మహా) భూతం, దైవశక్తి స్వరూపం. అవ్యక్తచోటు, అవినాశి, అనంతం.

source: *Ancient Indian Education - by Radha Kumud Mookarji*



(1744-1803), ప్రముఖ జర్మనీ తత్వవేత్త, కవి, విమర్శకుడు. హెగెల్, గొథె, వుల్ఫ్‌గాంగ్ వంటి సాహిత్యకారులపై ఈయన ప్రభావం ఉంది.

Johann Gottfried Herder

జోహాన్ గాట్‌ఫ్రైడ్ హెర్డర్

మానవుని మూలాలు భారతదేశంలోనే కనిపిస్తాయి. మానవ మేధస్సుకి సంబంధించిన తొలి విస్తృతి, తొలి ధర్మం, తొలి ఆలోచన, తొలి వేదాంతాలకు భారతదేశంలోనే అంకురార్పణ జరిగింది.

* * *

జ్ఞానపు తొలిరూపు, సరళత, సత్యం, ఔన్నత్యాలకు కూడా భారత్ పుట్టుగడ్డ. వీటికి సమానమైన గుణాలు మన యూరోపియన్ తత్వంలో కనిపించవు.

source: *India and World Civilization* - by D. P. Singhal

కెనడాకి చెందిన పండితుడు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సంస్కృతం అభ్యసించాడు. ఆక్స్‌ఫర్డ్‌లో ప్రొఫెసర్, రచయిత, పాత్రికేయుడు, విమర్శకుడు. టెలివిజన్ రచయితగా ఎన్నో అవార్డులు పొందినవాడు.



Paul William Roberts

పాల్ విలియమ్ రాబర్ట్స్

అశాశ్వతమైన సత్యాల వెనుక పారమార్థిక సత్యం వుందనే విషయాన్ని వేదాలు చెపుతున్నాయి. ఇవి సృష్టి-సృష్టికర్త వైపు (బ్రహ్మజ్ఞానం) మనల్ని మళ్లిస్తుంది. అప్పుడు రెండూ ఒకటిగా దర్శిస్తాం.

* * *

మొట్టమొదటగా నన్ను భారత్‌వైపు పదే పదే ఆకర్షించినవి వేదాలే. అవి ఇప్పటికీ నన్ను భారత్ వైపు లాగుతూనే ఉన్నాయి.

source: Empire of the Soul: Some Journeys in India



Ralph Waldo Emerson

(1803-1882), అమెరికన్ రచయిత, వ్యాసకర్త, ఉపన్యాసకుడు, యూనిటేరియను బోధకుడు.

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఇతిహాసాల మబ్బుల మాటున వున్న భారతీయ బోధనలు ఎంతో ఉన్నతమైనవి. అవి వెండిమబ్బుల వెనుక చంద్రబింబంలా ప్రకాశిస్తాయి. సత్యాన్ని, ప్రేమనూ ఆచరణలో పెట్టి మిగతావన్నింటినీ వదిలేయమంటుంది.

source: *India in the American Mind* - by **B. G. Gokhale**

* * *

ప్రకృతి నాకు 'బ్రాహ్మణత్వాన్ని' ప్రసాదిస్తోంది.
'పునర్జన్మ' సిద్ధాంతం కట్టుకథ కాదు.



Mark Tully

(1935-), ఒకప్పుడు భారత్‌లో బి.బి.సి. విలేఖరి.

మార్క్ టుల్లీ

"మా నాగరికతకి మూలం హిందూధర్మం" అని ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పాలని నేను ప్రగాఢంగా భావిస్తున్నాను.



Pierre Simon de Laplace

(1749-1827), ప్రముఖ ఫ్రెంచ్ గణిత శాస్త్రజ్ఞుడు, ఖగోళ శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త, సౌరమండలానికి సంబంధించి నెబ్యులార్ హైపోథీసిస్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు.

పియర్ సైమన్ డి లాప్లాస్

పదిగుర్తులతో సంఖ్యలను వ్యక్తంచేసే అపూర్వపద్ధతిని భారత్ మనకు ఇచ్చింది. ఒక్కో సంఖ్యకు స్థానవిలువ, నిరపేక్ష విలువ ఉంటాయి. ఈ పద్ధతి ఎంతో సరళంగా కనపడుతుందిగాని నిజానికి చాలా లోతయినది, ముఖ్యమైనదీ కూడ. ఈమూల ప్రక్రియ ఆధారంగానే గణితశాస్త్రం నేడు అద్భుతాలు సృష్టించగలుగుతోంది.

(1889-1975), ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుడు. ఆయన 1934-1961 సం॥ల మధ్య చారిత్రక పరిశోధనలు 'ఎ స్టడీ ఆఫ్ హిస్టరీ' పేరుతో 12 సంపుటాలుగా ప్రచురిత మయ్యాయి.



Dr. Arnold Joseph Toynbe

ఆర్నాల్డ్ జోసెఫ్ టాయెన్‌బీ

మానవ మనుగడ అత్యంత ప్రమాదకర పరిస్థితులలో ఉన్న ఈ దశలో ప్రాచీన హిందూమార్గమే మనల్ని రక్షించగలదు. మానవులందరినీ ఒక్కతాటిపై నడిపించే వసుధైక కుటుంబాన్ని నిర్మించే స్ఫూర్తి, మనోభూమిక హిందుత్వానికే ఉంది.



Jules Michelet

(1798 -1874), ప్రముఖ ఫ్రెంచ్ రచయిత. రొమాంటిక్ ఉద్యమానికి చెందిన గొప్ప చరిత్రకారుడు.

జ్యూల్స్ మిష్‌లే

కార్యాచరణలోను, మేధోశ్రమలోను అలసిన వ్యక్తులకు జవసత్వాలనిచ్చే ఈ (మధు) పాత్ర నుంచి తనివితీరా తాగమని చెప్పండి. పాశ్చాత్య ప్రపంచంలో ప్రతిదీ సంకుచితమే. గ్రీసు చిన్నది. నాకు ఇరుకనిపిస్తుంది. 'యూద్' ఆర్ద్రత లేనిది. నాకు ఊపిరి ఆడదు. విశాల ఆసియా వైపు చూడండి. జ్ఞానపూర్ణమైన తూర్పు వైపు చూడండి. అక్కడ గొప్పదైన రామాయణం వుంది. ఆ గ్రంథం హిందూ మహాసముద్రమంతటి పెద్దది, దైవీయమైనది. జ్ఞానపు వెలుగుతో నిండినది. వైరుధ్యాల కతీతమైన దేవీ సమైక్యత గలది. గొప్ప శాంతి అక్కడుంది. ఘర్షణకు - సౌహృదయానికి నడుమ ఎల్లలు... లేని సౌభ్రాతృత్వం సమస్త జీవులను ముంచెత్తుతుంది. అడుగు, హద్దులు లేని సముద్రమంత ప్రేమ, దయ, క్షమ అక్కడ ఉన్నాయి.

(1940 -), ప్రఖ్యాత వేల్స్ భౌతిక శాస్త్రవేత్త. చిన్నవయసులోనే నోబెల్ పురస్కారమును అందుకున్నారు. మనస్సు - పదార్థాల అనుసంధానంపై పరిశోధన ఈయన ప్రత్యేకత. ఇతని పేర జోసెఫ్సన్ ప్రభావము సుప్రసిద్ధం. వేదాంత మరియు సాంఖ్య దర్శనములచే మిక్కిలి ప్రభావితుడు.



Brian David Josephson

బ్రయాన్ డేవిడ్ జోసెఫ్‌సన్

వేదాంత సాంఖ్య దర్శనములు వ్యక్తి మనస్తత్వాన్ని, ఆలోచనా విధానాన్ని రూపొందించే సూత్రాలకు మూలం. క్వాంటమ్ క్షేత్రానికి వాటిలో సంబంధమున్నది. క్వాంటమ్ క్షేత్రము అంటే కణములు ఎలా అణువులుగా, పరమాణువులుగా విభజింపబడి పనిచేస్తాయో అన్న విషయం.



Paul Deussen

(1845–1919), ప్రఖ్యాత జర్మను తత్వవేత్త షోపెన్‌హావర్ ప్రత్యక్ష శిష్యుడు. షోపెన్‌హావర్ సొసైటీ స్థాపకుడు. ఉపనిషత్తుల అనువాదకుడు.

పాల్ డ్యూస్సెన్

వైజ్ఞానిక ప్రజ్ఞ యొక్క ఆవిష్కరణలు ఏవైనా కావచ్చు. అవి ఉపనిషత్తులలో చెప్పిన శాశ్వత సత్యాలతో విభేదించవు.

source: ***Indian Antiquary*** - by **Paul Deussen**

* * *

జ్ఞాన వృక్ష పుష్పములే ఉపనిషత్తులు. వాటిని మించిన సుందరమైన పుష్పములుండవు. వేదాంతము ఆ వృక్షఫలము. అంతకు మించిన రుచియైన ఫలములుండవు.

(1817-1862), ప్రముఖ అమెరికన్ వేదాంతి, రచయిత, సామాజిక విమర్శకుడు, లియోటాల్‌స్టాయ్, మహాత్మాగాంధీ, మార్టిన్ లూథర్ కింగ్‌లను ప్రభావితం చేసిన వేదాంతి.



Henry David Thoreau

హెన్రీ డేవిడ్ థోరో

అత్యద్భుతము, విశ్వజనీనము అయిన తత్త్వాన్ని ప్రభోదించే గీతాగంగలో ప్రతిరోజు మునకలేసి, ఆత్మజ్ఞానాన్ని పరిపూర్ణం చేసుకొంటాను. దానితో పోలిస్తే మన ఆధునిక ప్రపంచసాహిత్యం ఎంతో అల్పంగానూ, మరుగుజ్జుగానూ అనిపిస్తుంది.

source: ***The Writings of Henry D. Thoreau - Walden***

* * *

వేదాల్లో ఏమూల చదివినా, ఏదో ఒక పారలౌకికమైన తెలియని వెలుగు ముంచెత్తినట్లు అనిపిస్తుంది. వేదబోధనలలో ఎక్కడా వర్గధోరణి ప్రస్తావన ఉండదు. అది అన్నికాలాలకు, వాతావరణాలకు, జాతులకు పనికివస్తుంది. గొప్పజ్ఞానం పొందడానికి వేదం రాచబాట. దాన్ని చదివేటప్పుడు నాకు వేసవిలో నీలి, విశాల ఆకాశం క్రింద విహరించినట్లు అనిపిస్తుంది.

source: ***The Hindu Mind - by Bansi Pandit***



August Wilhelm Schlegel

(1767-1845), ప్రముఖ జర్మన్ పండితుడు, కవి, విమర్శకుడు, తత్వవేత్త.

ఆగస్ట్ విల్‌హెల్మ్ వాన్ ష్లీగల్

అత్యున్నత యూరోపియన్ తత్వం కూడా భారతీయ వేదాంతం ముందు మిణుకు రవ్వవలె వెలవెలపోతుంది.



A. E. George Russell

(1867 - 1935), ప్రముఖ కవి, కళాకారుడు, మార్మికుడు. ఐరిష్ సాహిత్య పునరుజ్జీవన ఉద్యమ ప్రముఖుడు.

ఎ.ఇ. జార్జ్ రస్సెల్

భగవద్గీత, ఉపనిషత్తులు చదువుతుంటే వాటినిండా దివ్యత్వంతో కూడిన పరిపూర్ణ జ్ఞానం నిండి ఉందనిపిస్తోంది. వాటిల్లో ప్రస్తావించని విషయం లేదు. భగవద్గీత చెప్పినవారికి ఈ భూమ్మీద ఉన్న సర్వజీవుల గురించి బాగా తెలుసుననిపిస్తుంది. ఆత్మజ్ఞానం గురించిన సంపూర్ణ అవగాహన ఉన్నట్టనిపిస్తుంది.



Alexander M. Kadakin

(1949-), రష్యన్ విద్వాంసుడు. బహుగ్రంథకర్త, భారత్‌కు, నేపాల్‌కు, స్వీడన్‌కు రాయబారిగా వ్యవహరించారు.

అలగ్జాండర్ యం. కడాకిన్

అన్ని సిద్ధాంతాలను, పరిభాషలను అధిగమించేటట్లుగా
పరమాత్మ భారత్‌ను సృష్టించాడేమో అనిపిస్తుంది.
నేను తిరిగి నా దేశానికి వెళ్లేటప్పటికీ
నా హృదయం భారత్‌లోనే ఉంటుంది. భారతదేశపు
తీపి గుర్తులు నాలో ఎన్నటికీ మాసిపోవు.

(1925-), ప్రఖ్యాత అమెరికన్ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత.



Charles H. Townes

చార్లెస్ హెచ్. టౌన్స్

భారతీయ విద్యార్థులు తమ ఆధ్యాత్మిక సంస్కృతికి విలువనియ్యాలి.

* * *

ప్రాచీన భారతీయ సంస్కృతీ ప్రభావం జీవిత పరమార్థంపై, విలువలపై కనపడుతుంది.

* * *

విజ్ఞానశాస్త్రాన్నీ, ఆధ్యాత్మికతను విడదీయటం ప్రమాదకరం. ఆ ప్రయత్నం అసాధ్యం కూడా.



(1744-1803), ప్రముఖ జర్మనీ తత్వవేత్త, మతవేత్త, కవి, సాహిత్య విమర్శకుడు, గోతె, ఫ్రెడ్రిచ్ హెగెల్ వంటి ప్రముఖులకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి.

Johann Gottfried Herder

జోహాన్ గాట్‌ఫ్రైడ్ హెర్డర్

సృష్టిలో సంగీతం ఆవిర్భవించినచోటు, అంతరంగవాణి వినిపించే చోటు, మానవజాతి ఆవిర్భవించిన చోటు, మనిషికి తెలిసిన చోటు, అన్ని మతాల చైతన్యాలకు మూలకేంద్రమైన చోటు.. భారత్ మాత్రమే. అటువంటి పుణ్యభూమి భారతదేశమా! నీకు నా శిరస్సు వంచి అభివందనం చేస్తున్నాను.

* * *

మానవజాతి మూలాలను భారత్‌లో చూడవచ్చు. వివేకం - సరళతతో కూడిన శీలం, బలం - వీటి రూపురేఖలను మానవమేధ ఇక్కడినుంచే గ్రహించింది. సూటిగా చెప్పాలంటే మన శుష్క యూరోపియను తాత్వికతలో దీనికి సమానమైనది లేదుగాక లేదు.



Mircea Eliade

(1907-1986), రుమేనియా తత్త్వవేత్త, విమర్శకుడు, రచయిత. 'భారత వేదాంత చరిత్ర'ను ఐదు భాగాలుగా అందించాడు. సంస్కృత అధ్యయనం పట్ల అమిత ఆసక్తి కల్గి వున్నాడు.

మిర్సియా ఇలియేడ్

ఒక సామాన్యున్ని సంపూర్ణునిగా మార్చగలిగే శాస్త్రమే యోగ. 'యోగ' భారతీయులకు సహజమైన వారసత్వ సంపద అన్న విషయాన్ని గ్రహించాలి. యోగ భారతీయ మేథోసంపత్తిలో ఒక కోణం!

Yoga: Immortality and Freedom - by **Mircea Eliade**

* * *

అనితరసాధ్యమైన కఠోర పరిశ్రమతో, కృషితో, మానవజీవితంలోని పలుకోణాలని విశ్లేషించటం ఒక్క భారత్‌లోనే జరిగింది.



Sir William Jones

(1746-1794), ప్రముఖ బ్రిటిష్ న్యాయ విద్వాంసుడు, భారతీయ సాహిత్యాన్ని, పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేసిన వారిలో ప్రముఖుడు. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం నాటకాన్ని ఆంగ్లంలోకి అనువదించారు.

సర్ విలియమ్ జోన్స్

హిందూ సాహిత్యంతో ఓ మాదిరి పరిచయం
కలిగించుకోవడానికి ఒక జన్మ మొత్తం కూడా చాలదు.

* * *

స్టోవా, లైసియం నగరాలలోని అకాడమీలలో బోధించిన
ఆధ్యాత్మిక విషయాలన్నీ భారతీయుల షడ్దర్శనాలలోనే ఉన్నాయి.

* * *

వేదాంతాన్ని, దాన్ని వివరించే చక్కని ప్రకరణ గ్రంథాలను
చదివినప్పుడు భారతీయ ఋషులు గ్రోలిన జ్ఞాన గంగ నుంచే
పైథాగరస్, ప్లేటోలు తమ సిద్ధాంతాలను స్వీకరించారని
అనిపించక మానదు.



Erwin Schrödinger

(1887-1961), 20వ శతాబ్దపు ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత. వేవ్‌మెకానిక్స్, ష్రోడింగర్ ఈక్వేషన్‌ల ఆవిష్కర్త.

ఇర్విన్ ష్రోడింగర్

చైతన్యం ఒక్కటేనని భారతీయ వేదాంతం చెప్తుంది.
అన్ని సంఘటనలు, జననమరణాలు
ఒకే విశ్వచైతన్యంలో సంభవిస్తాయి.



(1947-), ప్రముఖ ఫ్రెంచ్ గణితశాస్త్ర చరిత్రకారుడు. "ది యూనివర్సల్ హిస్టరీ ఆఫ్ నంబర్స్" అనే గ్రంథాన్ని రచించారు.

Georges Ifrah



జార్జెస్ ఇఫ్రా

ప్రాచీన భారతీయ సంస్కృతి గణితాన్ని అత్యుత్తమకళగా పరిగణించింది. యూరోపియనులకు వెయ్యేళ్ళ పూర్వమే శూన్యము, అనంతము అనే రాశులు విలోమ సంబంధం కలిగి ఉంటాయని భారతీయ విద్వాంసులు కనుగొన్నారు.

* * *

భారతీయ ప్రకృతి విజ్ఞానం ఒక మార్మిక, ధార్మిక మూలం నుంచి పుట్టిందని చెప్పడానికి అంక శాస్త్రంలో వాడిన పదజాలం, అంకెలకు వాడిన సంస్కృత వ్యుత్పత్తులే రుజువు.

* * *

భారతీయులకు సంఖ్యల మీద ఉన్న గాఢ అభిమానమే 'స్థానవిలువ పద్ధతి' ఆవిష్కరణకు దారితీసింది. అది వారిని కేవలం 'గణ' సాధ్యమైన సమస్యలకే పరిమితం చేయకుండా, గణితపరమైన అనంత భావనను అవగాహన చేసుకొనేందుకు ప్రేరేపించింది.

source: The Universal History of Numbers - by Georges Ifrah



Leonard Bloomfield

(1887-1949), ప్రముఖ అమెరికన్ శాస్త్రవేత్త, రచయిత, భాషాశాస్త్రవేత్త. సంస్కృత భాషపై మిక్కిలి అభిమానం కలవాడు. ఈయన వ్రాసిన "లాంగ్వేజ్" అనే పుస్తకం ఎంతో ఖ్యాతి పొందింది.

లియోనార్డ్ బ్లూమ్‌ఫీల్డ్

భాషపట్ల యూరోపియన్ల ఆలోచనావిధానాన్ని విప్లవాత్మక రీతిలో మార్చిన జ్ఞానం భారతదేశంలోనే ఉద్భవించింది. హిందూ వ్యాకరణం భాషా భాగాలను విశ్లేషించటం యూరోపియన్లకు నేర్పింది. ఇలా యూరోపియన్ల వాక్యనిర్మాణంలో, వారి వ్యాకరణాలలో హిందూ వ్యాకరణ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.



Georges Bernard Shaw

(1856-1950), ప్రముఖ ఐరిష్ నాటకకర్త, లౌకికవాది. 20వ శతాబ్దిపు ప్రపంచ రంగస్థలంపై యుగకర్తగా ప్రపంచ మన్ననలను అందుకున్నారు. సాహిత్యంలో నోబెల్ బహుమతిని పొందారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వ్యవస్థాపక భాగస్వామి.

బెర్నార్డ్ షా

హిందూ జీవన విధానం సహజతను సాక్షాత్కరింపచేస్తుంది. అది సరైన విధానం. పాశ్చాత్యులమైన మనం కృత్రిమత అనే ముసుగు కప్పుకుంటాం. కానీ భారతీయ వదనాలపైన సృష్టికర్త చేతిజాడను చూపే సున్నితమైన కవళికలు కనిపిస్తాయి.

source: Hinduism: **Path of the Ancient Wisdom**, by **Hiro G.Badlani**

* * *

పైకి అనేకంగా కనిపించే హిందూ దేవుళ్ళు నిజానికి ఒకే దైవమని హైందవతత్వం. హిందువుల దైవంలో అందరి దేవుళ్ళు ఇమిడి ఉండడంవల్ల ఆ మతం ప్రపంచంలో అన్ని మతాలకంటే సహనం కలదైంది. హిందూమతంలోని నమ్యత, సూక్ష్మత ఎలాంటివంటే ఒక మెథడిస్టు, విగ్రహారాధకుడు కూడా దానితో సహవాసం చెయ్యగలడు.

source: **Hinduism, religion and way of life**, by - **Satyavrata Ramdas Patel**



Pierre Sonnerat

(1748-1814) - ఫ్రెంచి ప్రకృతి పరిశోధకుడు, గ్రంథకర్త.

పియర్రీ సొనెరట్

'ప్రాచీన భారతం' ప్రపంచానికి మతాలనూ, జీవన విధాన తత్త్వాన్ని ప్రసాదించింది. భారతదేశం ద్వారా తాము పొందిన జ్ఞానానికి ఈజిప్టు, గ్రీసు ఎంతో ఋణపడి వుండాలి.

* * *

అత్యుత్తమ జ్ఞానులుగా గుర్తింపబడ్డ 'బ్రాహ్మణుల' వద్ద పైథాగరస్ శిష్యరికం చేసిన సంగతి జగద్విదితమే!



Georges Ifrah

(1947-) ప్రసిద్ధిగాంచిన ఫ్రెంచ్ దేశపు గణిత చరిత్రకారుడు. ఆయన రాసిన "ది యూనివర్సిల్ హిస్టరీ ఆఫ్ నంబర్స్" అనే గ్రంథము చాలా ప్రసిద్ధి గాంచినది

జార్జి ఇఫ్రా

అద్భుతమయిన ఈ హిందూ నాగరికతకు మనము
ఎంతో ఋణపడి ఉన్నామో స్పష్టంగా తెలుస్తున్నది.
గణితములోనే కాదు, సంఖ్యా సిద్ధాంతాన్ని
సులభతరం చేసి దారిని సుగమ్యము చేసిన
వారి సృజనాత్మక తీరు మెచ్చదగినది.
గణితము ద్వారా నిజమైన శాస్త్ర పరిశోధనను
వేగవంతం చేయడానికి హిందూ జ్ఞాన కోవిదులు తోడ్పడ్డారు.



Wilhelm von Humboldt

(1767-1835), ప్రముఖ జర్మన్ తత్త్వవేత్త, నిష్ణాతుడైన భాషావేత్త, రచయిత. విద్యామంత్రిగా కూడా పనిచేసారు.

విల్‌హెల్మ్ వాన్ హమ్‌బోల్ట్

ఈ భూమిపైన ప్రతినోటా తప్పనిసరిగా వినిపించవలసిన
మధురమైన, సత్యమైన, ఏకైక తత్త్వగీతం భగవద్గీత.
ఈ ప్రపంచంలో అత్యంత విలువైనదేదైనా ఉందీ
అంటే అది భగవద్గీత ఒక్కటే.

* * *

ప్రపంచం ఇప్పటివరకూ సృష్టించిన గాఢమైన, సమున్నతమైన
తత్త్వగ్రంథం గీత. మనమెరిగిన సమస్త భాషల్లోను ఒకే ఒక
నిజమైన తాత్త్విక గీతం ఇది.



Mihai Eminescu

(1850–89), ప్రముఖ రొమానియన్ కవి, నవలా రచయిత, పాత్రికేయుడు, వేదజ్ఞానం పట్ల ఎంతో ఆకర్షితుడైన వ్యక్తి.

మిహాయ్ ఎమినెస్కు

చెట్టు, పిట్ట, మనిషి, సూర్యుడు,
చంద్రుడు మొదలైన సర్వజీవులు, అంతెందుకు?
సృష్టి అంతా బ్రహ్మములోనే పుట్టి, గిట్టుతాయి.
అందులోనే ఒకటవుతాయి.



Andrew Tomas

(1906- 2001), ఆస్ట్రేలియన్ దేశస్థుడు. యు.ఎఫ్.ఒ. పరిశోధకుడు. అనేక భౌతిక, ఖగోళ, ఆధ్యాత్మిక గ్రంథాల రచయిత.

ఆండ్రూ టొమస్

అణుబాంబులను పోలిన ఆయుధాలను గురించిన ప్రస్తావనలను నేను మహాభారతంలోని మౌసలపర్వంలో చదివాను. లక్షల కొద్దీ సైన్యాన్ని, వారి వెంట్రుకలను, గోళ్లను కూడా బూడిదగా మార్చడం, పక్షులు రంగుమారిపోవడం, మట్టిపాత్ర ఉన్నపళంగా పగిలిపోవడం, ఆహార పదార్థాలు విషపూరితం కావడం.... మొదలైన అంశాలు మహాభారతంలో చదువుతుంటే దారుణమైన హిరోషిమా ప్రభావమే నాకు కళ్ళకు కట్టినట్టనిపించింది.

source: *We Are Not The First Riddles of Ancient Science*
- by Andrew Tomas

* : UFO= Unidentified Flying Object; గ్రహాంతర వస్తువు అని కొందరి అంచనా.



Dr. Arthur Versluis

(1959 -), మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో ప్రొఫెసర్. అమెరికన్ల ఆలోచన, భాషపై పలు పుస్తకాలు రాశారు.

ఆర్థర్ వెర్స్‌లూయి

అతి ప్రాచీనమైన, స్వచ్ఛమైన ఆధ్యాత్మికత ఉపనిషత్తుల్లోనే లభిస్తుంది. ప్రపంచమంతా భారతీయ వేదాంతాన్ని తప్పనిసరిగా అనుసరించాలి.



V S Naipaul

(1932-), భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడు. 2001 సంవత్సరపు నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత. ప్రముఖ రచయిత.

విద్యాధర్. ఎస్. నైపాల్

హిందూ మూలసూత్రాల్లో ధర్మం ఒకటి. ధర్మం చాలా విశాలమైన సూత్రం. ధర్మమంటే సరైనదారి. వేదం ఆమోదించిన దారి. మానవులు – వారివారి స్వభావాలకు తగినట్లు నడవతగిన దారి.

source: *The Treasury of Hinduism* - by **Harischandra Lal Singh**

* * *

వయసు మీదపడిన కొద్దీ నాలోని 'హిందువు' కూడా ఎదుగుతున్నాడు.



(1895–1976), ప్రముఖ చైనా దేశ పండితుడు, రచయిత, పాత్రికేయుడు, అనువాదకుడు, భారత ప్రాచీన సాహిత్య అభిమాని.

Lin Yutang

లిన్ యుటాంగ్

అందమైన సాహిత్యాన్ని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన భారతదేశం చైనా దేశానికి గురువు. అలాగే ప్రపంచానికి త్రికోణమితి, చతుర్వర్గ సమీకరణలు, వ్యాకరణం, శబ్దశాస్త్రం, కథాసాహిత్యం, పంచతంత్రం, చదరంగం, తత్వం అందించింది. బొకాషియో, గెథే, హెర్డర్, షోపెన్‌హావర్, ఎమర్సన్, ఈసప్‌లను ప్రభావితం చేసింది.

(1890-1943), ప్రముఖ జర్మన్ పండితుడు, ఇండాలజిస్టు.



Dr. Heinrich Zimmer

హీన్రిచ్ జిమ్మర్

భారత నాగరికతా నిర్మాణమంతా
ఆధ్యాత్మిక వర్ణాలతో వైభవోపేతంగా దర్శనమిస్తుంది.

* * *

మన పాశ్చాత్యులు చేరబోతున్న సంధికాలానికి భారతీయ చింతనాపరులు క్రీస్తు పూర్వం ఏడువందల ఏళ్ళనాడే చేరుకున్నారు. ప్రాచ్య విజ్ఞానపు భావనలు, భావచిత్రాలను ముఖాముఖి దర్శించినప్పుడు మనలో కలిగే ఉత్సాహ నిరుత్సాహాలకు, ఆసక్తి నిరాసక్తతకు కారణమిదే. హిందూ నాగరికతా సౌధానికి మూలం ఆధ్యాత్మికత.

source: ***Readings in Eastern Religious Thought - Hinduism*** - by **Allie M. Frazier**



Count Magnus F. Bjornstjerna

(1779-1847) - స్వీడను రాజకీయవేత్త. లండనులో మతబోధకుడు. విద్వాంసుడు. హిందుత్వంపై గ్రంథం రచించారు.

కౌంట్ మాగ్నస్ ఎఫ్. బోర్న్‌స్టెర్నా

వేదాలు పరమేశ్వరుడొక్కడే అంటాయి. అతడు సర్వశక్తిమంతుడు, అనంతుడు, శాశ్వతుడు, స్వయంస్థితుడు, తేజోమయుడు, విశ్వపతి - అని అవి మనకు నమ్మకమిస్తాయి..

(1917-1992), ప్రఖ్యాత క్వాంటమ్ మెకానిక్స్ శాస్త్రజ్ఞుడు. తాత్వికుడు. జిడ్డు కృష్ణమూర్తి, ఐన్‌స్టీన్‌ల చేత ప్రభావితుడైన వ్యక్తి. భారతీయ విజ్ఞానం పట్ల ఆకర్షితుడై భౌతికశాస్త్రం - చైతన్యం అర్థాన్ని ప్రపంచమంతా చాటిచెప్పారు.



David J. Bohm

డేవిడ్ జె. బోమ్

ఆత్మ అర్థము వంటిదని కొందరు అంటారు. కాని ఆ అర్థం ద్వారా తెలియబడేది బ్రహ్మము అని నా ఉద్దేశ్యం. అంటే చేతన, విశ్వముల ఏకత్వం. తెలియబడేవస్తువు, దాని అర్థం చివరకు ఒకటే అనే పరమసత్యాన్ని హిందూ వేదాంతంలోని 'ఆత్మయే బ్రహ్మము' అనే వాక్యం తెలియచేస్తుంది.



Linda Johnsen

(1954-), అమెరికన్ విద్వాంసురాలు, రచయిత్రి

లిండా జాన్సన్

సైన్సుతో పూర్తిగా ఏకీభవించే మతం హిందూమతం. సైన్సులోని ముఖ్య అంశాలతో ఈమతం ఏకీభవిస్తుంది. ముఖ్యంగా విశ్వం పరిమాణం, భూమి వయసు మొదలైన అంశాల్లో, విశ్వజనీన దృక్పథం కలిగిన మతం హిందూమతం.

source: ***The Complete Idiot's Guide to Hinduism*** - by **Linda Johnsen**

* * *

ఇతర మతాలను కూడా గౌరవంగా అక్కున చేర్చుకోగలిగిన ఒకేఒకమతం హిందూమతం. ఎందుకంటే ప్రతి ఒక్కరూ దైవకృప పొందటానికి అర్హులేనని ఆ మత ప్రతిపాదన



Hu Shih

(1891-1962), ప్రసిద్ధ చైనీస్ తత్వవేత్త, రచయిత.

హు షిహ్

ఒక్క సైనికుణ్ణి కూడా సరిహద్దులు దాటించకుండా ఇరవై శతాబ్దాలపాటు భారతదేశం చైనాపై సాంస్కృతిక ఆధిపత్యం చెలాయించింది.

* * *

తాత్వికచింతనలోను, విశ్వజ్ఞాన దృష్టిలోను, ఆకట్టుకునే మత క్రియాకలాపంలోను, ఊహాశక్తిలోను, హిందూమతం వంటి మతాన్ని చైనా చూడలేదు.

* * *

ఒక బిచ్చగాడు హఠాత్తుగా ఒక రత్నాలరాసి ముందు నిలబడిపోయినట్లుగా చైనాదేశం, భారతీయ జ్ఞానవైభవాన్ని చూసి దిగ్భ్రమ చెందింది, ఆనందంతో పొంగిపోయింది. ఉదారమైన ఆ (హిందూ) దాత నుంచి తనకు కావలసినంత అడిగి పుచ్చుకుంది. అలా పుచ్చుకున్న వాటిలో మొదటిది మత జీవనం. ఈ విషయంలో చైనాభారత్‌కు ఎంత ఋణపడివుందో ఎన్నటికీ పూర్తిగా చెప్పలేము.

source: *India and World Civilization* - by D. P. Singhal



Huston Smith

(1919-1996), అమెరికా దేశపు విద్వాంసుడు. ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు రచించారు.

హూస్టన్ స్మిత్

విశ్వం వయస్సు ఆరువేల ఏళ్ళు అని పాశ్చాత్యులు ఇప్పటికీ భావిస్తూ ఉండగా, గంగానదిలోని ఇసుకరేణువుల సంఖ్యతో సమానమైన పెద్ద పరిమాణంగల యుగాలు, మహాయుగాలపై భారత్ ఏనాడో ఆలోచన సాగించింది. ఈ విశ్వం ఎంత పెద్దదంటే (ఎంతో పెద్దవనుకునే) ఆధునిక ఖగోళ శాస్త్రపు అంచనాలు చడీచప్పుడు లేకుండా ఆ అగాధంలో మునిగిపోతాయి.

* * *

హిందువుల వైశ్వికశాస్త్రం విస్తృతిలోను, లోతులోను చాలా గొప్పది. కాని అది అంతటితో ఆగలేదు. మానవుడు ఇప్పటిదాకా ఊహించడానికి కూడా సాహసించని సిద్ధాంతాన్ని అది ప్రతిపాదించింది. ఏ అనంతం నుంచి ఈ విశ్వం ఉద్భవించిందో ఆ అనంతము, మనము ఒకటే. హిందూమతంలోని ప్రతిఒక్క అంశమూ ఈ పరమ సత్యాన్ని తెలిపేదిగా ఉంటుంది.

భారత్‌లో జన్మించిన ఒక విద్వాంసుడు.
గ్రంథకర్త. పత్రికా రచయిత.



Richard Waterstone

రిచర్డ్ వాటర్‌స్టోన్

శక్తి - పదార్థముల ఏకతకు, శివతాండవంలో
వ్యక్తమయ్యే చైతన్యానికి స్పష్టమైన పోలిక వుంది.
ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సిద్ధాంతంలో,
ఒక పరమాణు గర్భంలోని సూక్ష్మ అణువు
భారాన్ని కాంతివేగపు వర్గ విలువతో హెచ్చవేస్తే
వచ్చే విలువ ఆ సూక్ష్మ అణువులోని శక్తి అదే

$E=MC^2$

source: *India : Living Wisdom* - by Richard Waterstone



Sir William Jones

(1746-1794): గొప్ప పండితుడు, బహుభాషావేత్త, రచయిత, భారతీయ సాహిత్యాన్ని పాశ్చాత్యులకు పరిచయం చేసిన వారిలో ముఖ్యుడు. ఇతనే మహాకవి కాళిదాసు రచించిన శాకుంతలం నాటకాన్ని ఆంగ్లంలోకి అనువదించారు.

సర్ విలియం జోన్స్

"అమరజీవి న్యూటన్‌ని తక్కువ చేశానని అనుకోవద్దు. న్యూటన్ ప్రతిపాదితమైన సిద్ధాంతాలకు, ఆయన ప్రవచించిన తత్త్వజ్ఞానానికి ఆధారం జ్ఞాన భాండారమైన వేద వాఙ్మయమే అని చెప్పటానికి సాహసిస్తున్నా. వేదవాఙ్మయం ఒక జ్ఞానభాండారం."

* * *

"భారతీయ సాహిత్యంలోని ఒక్క భాగాన్ని ఆకళింపు చేసుకోవటానికైనా ఒక జీవితకాలం ఎంతమాత్రం చాలనే చాలదు"

(1905-1983), హంగేరీకి చెందిన బ్రిటిషు రచయిత. నవలాకారుడు. విమర్శకుడు. కంచిపరమాచార్యుల దర్శన ప్రభావంతో ఒక గ్రంథం రచించారు.



Arthur Koestler

ఆర్థర్ కోస్లర్

చీకటి యుగాన్ని గొప్పగా
ప్రభావితం చేసినవారు అవిస్తీన్.
అవిస్తీన్‌కి స్ఫూర్తి ప్లాటినస్.
ప్లాటినస్ ప్రభావితం అయ్యింది
భారతీయ విజ్ఞానం వల్లనే.



C.E.M. Joad

(1891-1953), సుప్రసిద్ధ బ్రిటిష్ తత్వవేత్త, రచయిత, ఆచార్యుడు. 1940 ప్రాంతంలో 'బ్రిటిష్ రేడియో' ద్వారా ప్రసిద్ధి పొందారు. 75కి పైగా పుస్తకాలు వ్రాసారు.

సి. ఇ. ఎం. జోడ్

ఉపనిషత్తులలోని తాత్విక దృక్పథాలు
స్వేచ్ఛాయుతమైనవి, సాహసోపేతమైనవి.
ఆధ్యాత్మిక తత్వమార్గం ద్వారానే
సత్యానుభవం కలుగుతుందని ఉపనిషత్తులు
స్పష్టంగా చెబుతున్నాయి.



Professor Arthur Holmes

(1895 -1965), భూభౌతిక శాస్త్రవేత్త, దర్హమ్ యూనివర్సిటీలో ప్రొఫెసరు.

ప్రొఫెసర్ ఆర్థర్ హోమ్స్

భూమి వయసును అంచనా వేయడానికి శాస్త్రీయపరమైన ఆధునిక సంకల్పాలు కంటే ముందే అనేక ప్రాచీన ప్రక్రియలు విస్తృత స్థాయిలో ప్రపంచ చరిత్రలో పురాతన ఆధ్యాత్మిక వేత్తలు కనిపెట్టారు. వీటన్నింటిలోనూ అసాధారణమైనది ప్రాచీన హిందూ ప్రక్రియ మాత్రమే.



Professor Kakuzo Okakura

(1862-1913) జపాన్ దేశానికి చెందిన వేదాంతి. నిపుణుడు, కళాఖండాల నిర్వహణ కర్త, రచయిత. ఆయన వ్రాసిన 'ది బుక్ ఆఫ్ టీ' అనే గ్రంథం ప్రపంచ ప్రఖ్యాతి చెందింది. పాశ్చాత్య ప్రభావంతో అట్టుడికిపోతున్న సమయంలో ఆయన జపాన్ తూర్పు దేశాలకి చెందినది అనే భావం కలిగించారు.

కకుజో ఒకకుర

ఎప్పటికీ ఎండిపోని శాస్త్రీయత అనే గొప్ప జీవనది భారత్‌లో దర్శనమిస్తుంది. బౌద్ధం కంటే ముందుగానే సాంఖ్య తత్త్వం, అణు సిద్ధాంతాలను కనిపెట్టిన ఘనత భారతీయులదే. ఇంకా నూతన ఆవిష్కరణలతో భారత్ తన మేధస్సును ప్రపంచానికి నిరంతరమూ చాటుతూనే ఉంది.



Count Maurice Maeterlinck

(1862-1949), బెల్జియం దేశపు నాటక రచయిత, కవి, వ్యాసకర్త. 1911లో ఫ్రెంచ్ భాషలో ఇతను రాసిన గ్రంథానికి నోబెల్ పురస్కారం లభించింది. ఈయన రాసిన "ద బ్లూ బర్డ్" అనే నాటికను రెండుసార్లు సినిమాగా తీశారు.

కౌంట్ మారిస్ మాటర్ లింక్

"హిందూ మతం ఎట్లా ప్రారంభమయిందో చెప్పలేము. ఆ మతాన్ని గురించి పూర్తిగా అధ్యయనం చేశాక అది పరిపూర్ణమైన, అతి ముఖ్యమైన గొప్ప సిద్ధాంతాలు గల మతమని అర్థమవుతుంది. ఇంకా లోతుకు వెళితే అది ఎంత సత్యమైనదో, పరిశుద్ధమైనదో తెలుస్తుంది. ఆధునిక, వైజ్ఞానిక శాస్త్ర సిద్ధాంతాలకు అది ఎంత దగ్గరగా ఉందో కూడా అర్థమవుతుంది.



Will Durant

(1885-1981), అమెరికా దేశానికి చెందిన గొప్ప రచయిత. ఆ దేశంలో ప్రసిద్ధులైన తత్త్వశాస్త్రజ్ఞులలో ఒకరు. ఆయన రాసిన 11 సంపుటాల "స్టోరీ ఆఫ్ సివిలైజేషన్" అనే గ్రంథము ప్రపంచ ప్రఖ్యాతి చెందింది.

విల్‌డ్యూరంట్

"భారతదేశం మానవజాతికి అంతటికీ మాతృభూమి. సంస్కృతం భాషలన్నింటికీ మాతృక. అరబ్‌లు భారతీయుల ద్వారా నేర్చుకుని మనకు నేర్పినందున గణితశాస్త్రానికి తల్లి. బుద్ధుని ద్వారా క్రిస్టియన్ మతంలో పొందుపరిచిన సిద్ధాంతాలవల్ల అన్ని మతాలకు తల్లి. గ్రామ పంచాయితీ, పాలనాపద్ధతిని ప్రపంచానికి అందించటం ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాలకే మాతృస్థానం అలంకరించింది. ఈ విధంగా భారతమాత మనకు ఎన్నో విధాలుగా తల్లి."

(1847-1933), ప్రముఖ బ్రిటిష్ రచయిత్రి. సోషలిస్టు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. మహిళా హక్కులకై గొప్ప కృషి చేసిన మహిళ. మంచి వక్త. 1917లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వ్యవహరించారు.



Annie Wood Besan

అనీ బీసెంట్

నలభై సంవత్సరాలుగా ప్రపంచ ప్రముఖ మతాలను అధ్యయనం చేసిన మీదట హిందూ మతం కంటె పరిపూర్ణము, శాస్త్రీయము, తత్వభరితము, ఆధ్యాత్మికము ఐన మతం మరొకటి లేదని నాకు బోధపడింది.

* * *

భారత్ సర్వమతాలకు పుట్టిల్లు. ఇక్కడ మతం, సైన్సు సంపూర్ణ సామరస్యం కలిగి ఉంటాయి. తిరిగి భారతదేశమే ప్రపంచపు ఆధ్యాత్మిక మాతృస్థానాన్ని ఆక్రమిస్తుంది.



Ralph Waldo Emerson

(1803-1882), ప్రముఖ అమెరికన్ రచయిత, వ్యాసకర్త, యూనిటేరియను సేవకుడు.

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

వైరుధ్యాల సూత్రం ప్రకారం నేను బ్రిటన్‌లోని ఓరియంటలిజం పట్ల అభిరుచి పెంచుకున్నాను. అల్పవిషయ భూయిష్టమై, గర్వంతో నిండి, పదార్థాన్ని అంటి పెట్టుకొని, భావాలను ద్వేషిస్తూ ఉన్న అధునాతన జీవనానికి ప్రాచ్య గురుత్వం తప్ప మరోమార్గం లేదు. ఈ మాట అనడం ఇంగ్లీషు వాళ్ళను ఆశ్చర్యపరచి, కించపరచవచ్చు. కాని ఒకటి మాత్రం నిజం. వాళ్ళు వినని ఉరుము ఒకటి ఉంది. వాళ్ళు చూడని మెరుపు మరొకటి ఉంది. దేశకాలాలను తృణీకరించే శక్తి ఒకటి ఉంది. అందువల్లనే వారన్‌హేస్టింగ్స్ లాంటి ఆంగ్లేయుడు. భారతీయ గ్రంథాలలోని గొప్ప తాత్వికచింతనకు, శైలికి ముగ్ధుడయ్యాడు. వాటిని గుర్తించని తన దేశస్థుల పక్షపాతాన్ని నిరసిస్తూ ఆయన వాళ్ళకు భగవద్గీత అనువాదాన్ని అందించాడు.



Count Hermann Keyserling

(1880-1946), ప్రముఖ ఎస్తోనియను తత్వవేత్త. 'స్కూల్ ఆఫ్ విజ్డం' సంస్థాపకులు.

కౌంట్ హెర్మన్ కెసర్లింగ్

భారతీయ కవులు, చింతనాపరులు, ప్రజా నాయకులతో సమానమైన వాళ్ళు యూరపులోగాని, అమెరికాలోగాని నేడు లేరు. అంతేకాదు- వాళ్ళ దరిదాపులకు వచ్చేవాళ్ళు కూడా లేరు.

* * *

మన మెరిగినంతలో భారత్ అత్యంత నిగూఢమైన ఆధ్యాత్మికతను సృష్టించింది. భారతీయ వేదాంతం పాశ్చాత్యతత్వం కంటే సర్వోత్కృష్టం. మహాభారతాంతార్గత భగవద్గీత ప్రపంచ సాహిత్యంలోనే అత్యంత సుందరం.



Victor Cousin

(1792-1867). ఫ్రాన్స్ దేశపు తత్త్వజ్ఞాని, సంస్కరణకర్త, చరిత్రకారుడు. ఉన్నతి భావాలు గల ఆలోచనాపరునిగా ప్రసిద్ధిపొందాడు. సైమన్ పియరె జోసెఫ్, రాల్ఫ్ ఎమర్సన్, జులెస్ సైమన్ లాంటి వేదాంతులను ప్రభావితం చేసిన మేధావి..

విక్టర్ కసిన్

భారతదేశపు కావ్యాలను, తత్వగ్రంథాలను శ్రద్ధగా చదివినపుడు అనంతమైన సత్యాలను కనుగొంటాము. వాటితో పోలిస్తే యూరోపియన్ మేధావులు ఆవిష్కరించిన సత్యాలు చాలా అథమస్థాయికి చెందినవని చెప్పవచ్చు. అందువల్ల ప్రాచ్యవేదాంతం ముందు మనం తలవంచక తప్పదు. మానవజాతికి పసితనపు ఊయల అనదగిన భారతదేశం అత్యున్నత తత్వజ్ఞానానికి పుట్టుగడ్డ అని చెప్పక తప్పదు.

(1889-1975), ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుడు, రచయిత, సంస్కర్త. 1934-1961 మధ్య 12 భాగాలుగా ప్రచురించిన ఈయన పరిశోధనల గ్రంథావళి ఈయనకు ఎనలేని కీర్తిని తెచ్చింది.



Dr. Arnold Joseph Toynbee

ఆర్నాల్డ్ జోసెఫ్ టాయన్ బీ

పశ్చిమ దేశాలు సాధించిన శాస్త్ర విజ్ఞాన పురోభివృద్ధి ప్రపంచదేశాలను భౌతికంగా మాత్రమే ఏకం చేశాయి. ప్రపంచదేశాలను మారణాయుధాలతో నింపాయి. కానీ పరస్పరం ప్రేమ, ఆప్యాయతలను పెంపొందించలేదు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో మానవాళిని రక్షించేది ఒక్క భారతీయ తత్త్వమే.



Mahatma Gandhi

(1869-1948) భారత జాతిపిత, వేదాంతి, రచయిత. ఎంతోమంది రాజకీయవేత్తలను, శాస్త్రవేత్తలను, వర్తమాన రాజనీతిజ్ఞులను ఆయన రచనలు ప్రభావితం చేశాయి.

మహాత్మాగాంధీ

భారతీయ విజ్ఞానం వెలకట్టలేని రత్నాలు గల ఒక మహాసముద్రం. లోతుకు వెళ్తున్నకొద్దీ ఎన్నెన్నో అమూల్యమైన సంపదలను కనుగొంటావు.

* * *

పరిశీలించినమీదట, హిందూమతమే అన్నిమతాల కంటె సహనశీలతగల మతమని నాకు అర్థమైంది. పిడివాదంతో సంబంధం లేకపోవడం నన్ను బలంగా ఆకర్షించింది. అందువల్ల ఆ మతాన్ని అనుసరించే వ్యక్తికి స్వయం వ్యక్తీకరణకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది.

* * *

హిందూమతం సనాతనం, సర్వసమగ్రం. అన్ని పరిస్థితులకు తగినట్లుగా దారి చూపగలిన నమ్యత గలది అన్నీ తెలుసుకున్నప్పుడే నేను హిందూమతాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నానని అర్థం.

Source: http://en.wikiquote.org/wiki/Hinduism

(1863-1902) స్వామి వివేకానంద మహా యోగి, వేదాంతి, అద్భుతమైన ఆధునిక యుగ ప్రవక్త. నికోల టెస్ల, రోమారోలా, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, ఎల్లా వ్హీలర్ విల్కాక్స్, జాన్ హెన్రీ రైట్ లాంటి మహామహులను ప్రభావితం చేసిన మహా వ్యక్తి.



Swami Vivekananda

స్వామి వివేకానంద

ఇక్కడ, ఈ నేలమీద మాత్రమే
సహనం, సానుభూతి చేతల్లో కనిపిస్తాయి.
ఇతరదేశాల్లో అవి నోటిమాటలు మాత్రమే.
ఈ గడ్డమీద మాత్రమే హిందువు ముస్లిములకు
మసీదులు, క్రైస్తవులకు చర్చిలు నిర్మిస్తాడు.



Sri Aurobindo

(1872-1950) శ్రీ అరవిందో ప్రముఖ వేదాంతులలో ఒకరు. స్వాతంత్ర్య సమరయోధుడు. యోగి, కవి. ఆయన వ్రాసిన ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలు వారి ఆధ్యాత్మిక ప్రగతికి తార్కాణాలు.

శ్రీ అరొబిందో

హైందవం తనకంటూ ఒక పేరును పెట్టుకోలేదు. ఎందుకంటే అది ఏ ఒక్క మతవిశ్వాసానికి తనను తాను పరిమితం చేసుకోలేదు కాబట్టి. ప్రపంచాన్నంతటినీ తన మతంలోకి మార్చాలనే యావ దానికి లేదు. తనదొక్కటే దోషరహిత విశ్వాసమనే పిడి నమ్మకం దానికి లేదు. మోక్షం పొందడానికి ఇదొక్కటే మార్గం అంటూ సంకుచిత్వాన్ని ప్రదర్శించలేదు. హైందవం మానవుడు చేసే ఒక నిరంతర దైవాన్వేషణ ఉద్యమం. అనేక దశలు, అనేక స్థాయిలు కలిగిన ఆత్మాన్వేషణ, ఆత్మోన్నతి మార్గం. అది తనను గురించి చెప్పుకునేటప్పుడు తానెరిగిన ఒకే పేరును ఉపయోగించుకునే హక్కు దానికుంది. ఆ పేరే సనాతనధర్మం. శాశ్వత ధర్మం.

మనం హిందూమతంగా వ్యవహరించేది నిజానికి శాశ్వతధర్మం. అది మిగిలిన మతాలన్నిటిని తనలో కలిగి ఉంది.

(1888-1975), తత్వవేత్త రచయిత, విద్యావేత్త. భారత రెండో (1962-67) రాష్ట్రపతి .



Sarvepalli Radhakrishnan

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

హైందవం అనేది కేవలం ఒక విశ్వాసం కాదు.
అది తర్కం, ఊహల సమ్మేళనం.
దాన్ని నిర్వచించడం కష్టం.
అనుభవపూర్వకంగా
మాత్రమే తెలుసుకోగలం.



Rudolph Steiner

(1861-1925), ఆస్ట్రియను తత్వవేత్త, సామాజికవేత్త, వాస్తువేత్త. ఈయన అందించిన రచనలను 330 పైగా సంపుటాలుగా ముద్రించారు.

రుడాల్ఫ్ స్టీనర్

ఉత్కృష్టమైన భగవద్గీతను సంపూర్ణంగా అర్థం చేసుకోవడానికి, ఆత్మానుసంధానమే, సరైన మార్గం.

(1850–1923), ప్రముఖ ఫ్రెంచి నవలా రచయిత.



Pierre Loti

పియరె లోటి

"కళలలో సాహిత్యంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ప్రాచీన భారత్‌కు నేను అత్యంత గౌరవం, ఆశ్చర్యంతో కూడిన భయభక్తులతో నమస్కారం చేస్తున్నా. ఓ ప్రాచీన భారతమా! నీకు నా జోహార్లు. మా పడమటి దేశాలను, మా ఆత్మలను మేల్కొలిపి అబ్బురపరచినప్పటికీ నీవు ఇంకా వినయంతో ఒదిగే ఉంటావు.

* * *

ఆత్మలను, దైవాలను, దేశాలను నాశనం చేస్తూ, నిత్యమూ తాను కుచించుకుపోతూ, క్షీణిస్తున్న పశ్చిమదేశాలకి నీవు మేలుకోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఓ భారతదేశమా! పడమర దేశాలన్నీ నీకు, నీ ఆదిజ్ఞానానికి ప్రణమిల్లుతున్నాయి.



Claude Arpi

(1949-), ఫ్రెంచి వైద్యులు, రచయిత, విద్వాంసుడు. అనేక ఆధ్యాత్మిక పుస్తకాలు, వ్యాసాలు వ్రాసారు.

క్లాడ్ అర్పి

నేను ఫ్రాన్స్ నుండి భారతదేశానికి వచ్చేముందు ఒక ఊహతో వచ్చాను. నేను వేదభూమి, బుద్ధుడు జన్మించిన సనాతన ధర్మ భూమికి వెళుతున్నానని, అక్కడ ప్రతి ఒక్కరు అంతర్ముఖులై, జ్ఞాన సముపార్జన చేస్తూ మిగతా ప్రపంచానికి సన్మార్గ దర్శకులుగా వుంటారని ఊహించాను. మరి యిప్పుడు నేను ఎందుకు దుఃఖపడుతున్నానో తెల్సా? నా ఊహకీ, వాస్తవానికి ఉన్న విపరీతమైన తేడాను గమనించాను. నాకు 'భారతీయుల పూర్వ వైభవం' పట్ల యిప్పటికీ నమ్మకం ఉంది. కాని నాకు అర్థం కానిది ఏంటంటే, భారతీయులే తమదైన గొప్ప (సంప్రదాయం) సంస్కృతిని గుర్తించకపోగా, తిరస్కరించడాన్ని నేను అర్థం చేసుకోలేకపోతున్నా.

(1875-1961), స్విట్జర్లాండ్ దేశపు ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. పలువురిని ప్రభావితం చేసిన ఆలోచనాపరుడు. (అనలిటికల్) సైకాలజీ వ్యవస్థాపకుడు.



Carl Jung

కార్ల్ జి. జంగ్

కాలానికి తట్టుకొని నిలబడిన గొప్ప నాగరికతలు
హిందూ, చైనా నాగరికతలు.
ఈ రెండూ అద్భుతమైన క్రమశిక్షణతో కూడి
ఆత్మజ్ఞానం అనే పునాదుల మీద నిర్మింపబడి
సృష్టి చేయబడినవి. ఉన్నతమైన తత్త్వజ్ఞానం, అనుష్ఠానం,
భారతీయ నాగరికతను
మరింత శ్రేష్ఠంగా, పవిత్రంగా చేశాయి.



Friedrich Schiller

(1759-1805), జర్మను తత్వవేత్త, కవి, చరిత్రకారుడు, నాటకకర్త.

ఫ్రెడరిక్ షిల్లర్

కాళిదాస విరచితమైన అభిజ్ఞాన శాకుంతలం ఒక అద్భుతమైన నాటకం. ప్రేమను ఇంత సుందరంగా, సుకుమారంగా చిత్రీకరించిన శాకుంతలంతో పోల్చదగిన రచన గ్రీకు సాహిత్యమంతా తిరగేసినా కనబడదు.

1888-1965), అమెరికాలో జన్మించిన ప్రముఖ బ్రిటిష్ కవి, తత్వవేత్త, విమర్శకుడు. 1948 సం॥ నోబెల్ బహుమతి గ్రహీత.



T. S. Eliot

టి. ఎస్. ఇలియట్

వేదాంతంలో ఉన్న ఆసక్తికొద్దీ గతంలో నేను ప్రాచీన భారతీయ భాషల పరిచయం సంపాదించాను. కొంత కవిత్వం కూడా చదివాను. అందువల్ల నా కవిత్వం మీద భారతీయ చింతన, భావుకతల ప్రభావం ఉందని నాకు తెలుసు.



Carl Jung

(1875 - 1961) స్వీడన్ దేశానికి చెందిన ప్రఖ్యాత మనస్తత్వ శాస్త్రవేత్త. ఎందరినో ప్రభావితం చేసిన విశ్లేషకుడు. ఇతని పేరిట విశ్లేషణమనస్తత్వ శాస్త్రం జంగియన్ సైకాలజీగా ప్రసిద్ధి పొందింది.

కార్ల్ జి. జంగ్

"భగవంతుని విషయంలో పాశ్చాత్య దేశాలలో ఉన్న జ్ఞానం, తూర్పుదేశ ఈశ్వరజ్ఞానం ముందు అపరిపక్వమైనది. పరిమితికి లోబడినది అని మనం (పాశ్చాత్యులు) గ్రహించాలి.



Sister Nivedita

(1867-1911) సిస్టర్ నివేదితగా ప్రసిద్ధి చెందిన మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్, ఐరిష్ వనిత. స్వామి వివేకానంద శిష్యురాలిగా భారతదేశానికి విచ్చేసి రామకృష్ణ మిషన్‌కై పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు.

సిస్టర్ నివేదిత

పురాతనమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింబించిన
మహాభారతం పరమపవిత్ర గ్రంథంగా విరాజిల్లుతోంది.
యువతలో వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి వారి ఆశయాలను,
వారి ఆకాంక్షలను తీర్చిదిద్దుకునేవిధంగా
ఎప్పటికీ ప్రేరణనిచ్చే గ్రంథం మహాభారతం.



Sirla A. C. B. Prabhupada

(1896-1977), స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. భగవద్గీతకు భాష్యం అందించారు. కృష్ణ భక్తితత్త్వాన్ని ప్రపంచ దేశాలకు అందించేందుకు 1966లో 'ఇస్కాన్'ను స్థాపించారు. అనేకమంది శిష్యులను తయారుచేశారు.

ఏ.సి. భక్తి వేదాంత ప్రభుపాద

పారమార్ధిక విద్యను బోధించే భగవద్గీతను ప్రతిఒక్కరూ
జాగ్రత్తగా చదివి, అందులో చెప్పినట్లు నడుచుకోవాలి.
జీవితంలో సంభవించే కష్టనష్టాల వల్ల కల్గే
మానసిక ఆందోళనల నుంచి ఊరటనిచ్చే
గొప్ప ఉపదేశం గీతాసారాంశం!

* * *

ఈ జన్మలోనే కాదు... రాబోయే జన్మలోనూ
ఆధ్యాత్మిక పరిపుష్టత చేకూర్చే
మహిమ భగవద్గీతకు వుంది.

(1940 –), దేశ విదేశ భాషలలో 50వేలకు పైగా పాటలను పాడిన గానగంధర్వులు. ఉత్తమగాయకునిగా ఏడుసార్లు జాతీయ అవార్డు, 43 సార్లు రాష్ట్రప్రభుత్వ అవార్డు అందుకున్నారు.




K.J. Yesudas

కె. జె. ఏసుదాస్

సంస్కృతం అభ్యసించాను కాబట్టే ఈ రోజు అన్ని భాషల్లోను పాడగలుగుతున్నా. అన్ని భాషలకు మూలం అదే. అలాంటి సంస్కృతాన్ని జాతీయ భాషగా ప్రకటిస్తే బాగుంటుందన్నది నా అభిప్రాయం".

* * *

శాస్త్రీయ సంగీతం అభ్యసించే దిశగా కన్నవాళ్లు వాళ్ల పిల్లలకి ప్రోత్సాహాన్నివ్వాలి.



(1956 -) ఆధ్యాత్మిక గురువుగా 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' అనే సంస్థ ప్రారంభకులుగా గత 30 సంవత్సరాలుగా ప్రసిద్ధులు. 152 దేశాలలో వీరు ప్రచారం చేస్తున్న సుదర్శన క్రియ ప్రసిద్ధమైనది. 40 వేల గ్రామాలలో వీరి ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయి.

Sri Sri Ravi Shankar

శ్రీ శ్రీ రవిశంకర్

మానవులు పరస్పరం ద్వేషం లేకుండా ఎలా మనుగడ సాగించాలో ఉద్బోధించే గ్రంథం భగవద్గీత. కష్టపరిస్థితుల్లో కూడా ధర్మం తప్పకుండా ఎలా వ్యవహరించాలో, ఏ పని చేయాలో బోధించే గురువు గీత. ప్రపంచంలోని మానవాళికంతటికీ పనికొచ్చే విషయాలు జీవితంలోని అన్నిస్థాయిల వారికి మార్గదర్శనం చేయగల ఏకైక, అసామాన్య గ్రంథం భగవద్గీత.



Carl Jung

(1875 - 1961) స్వీడన్ దేశానికి చెందిన ప్రఖ్యాత మనస్తత్వ శాస్త్రవేత్త. ఎందరినో ప్రభావితం చేసిన విశ్లేషకుడు. ఇతని పేరిట విశ్లేషణమనస్తత్వ శాస్త్రం జింగియన్ సైకాలజీగా ప్రసిద్ధి పొందింది.

కార్ల్ జి. జంగ్

మనం ఉపనిషత్తులను అధ్యయనం చేసినప్పుడు ఆ వేదాంతం అంత సులభసాధ్యంకాదని గుర్తిస్తాం. అబ్బురపరచే ఆ లోతైన వేదాంతం ముందు మన పాశ్చాత్యుల (బౌద్ధిక) పొగరుబోతుతనానికి మన అనాగరికతను తెలియజేస్తుంది. వాళ్ళ మనోవైజ్ఞానిక సునిశితత్వం, గాఢతలలో అణుమాత్రం కూడ మనకు లేదనిపిస్తుంది. ఈ విషయాల్లో మనమెంత అవిద్యావంతుల మంటే మంచేదో చెడేదో తెలియచెప్పే బాహ్య సూత్రాలు లేందే మనకు గడవదు. మనమింకా అనాగరిక దశలో ఉన్నందువల్ల మానవ ప్రకృతిలో విశ్వాసముంచడం ఒక ప్రమాదకర, అనైతిక దోషంగా మనకు కనిపిస్తుంది. ఎందుకంటే ఒక అనాగరికుడు కప్పుకున్న సభ్యత అనే పల్చటి ముసుగు వెనక (అతడి స్వభావమనే) అడవి జంతువు తయారుగా పొంచి వుంటుంది. అందువల్ల అనాగరికుడైన పాశ్చాత్యుడు భయపడటం ఒక విధంగా సరైనదే.

source: *Psychological Types* – by C G Jung



Barack Obama

(1961-), అమెరికా రాష్ట్రపతి. 2009లో శాంతికై నోబెల్ బహుమతి పొందిన ఘనుడు.

బరాక్ ఒబామా

ఏ నాగరికత వేల సంవత్సరాల నుండి ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తోందో, ఆ భారతదేశ మహోన్నత గతవైభవ చరిత్ర మీద నాకు ఎంతో గౌరవం, నమ్మకం...

మన భౌతిక శరీరానికి వున్న క్లిష్టమైన రహస్యాలను, బ్రహ్మాండానికి వున్న విస్తృతిని బహిర్గతం చేసింది భారతీయులే అనటం అతిశయోక్తి కాదు. మనం ప్రస్తుతం సమాచార విప్లవ యుగంలో వున్నాం. దీనికి అత్యంత ప్రధానమైన 'సున్నా', సంఖ్యల మూలాలు భారతదేశానివే.

source: Barack Obama speech in Indian Parliament 2010



Henry David Thoreau

(1817-1862), ప్రముఖ అమెరికన్ వేదాంతి, రచయిత, సామాజిక విమర్శకుడు, లియోటాల్‌స్టాయ్, మహాత్మాగాంధీ, మార్టిన్ లూథర్ కింగ్‌ని ప్రభావితం చేసిన వేదాంతి.

హెన్రీ డేవిడ్ థోరో

భారతీయులు లోకానికి అందించిన వేదవాక్యాలకు విలువ కట్టగలమా? అవి మన అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రపు విలువకు అనేకరెట్లు అధికం.



Paul William Roberts

కెనడాకి చెందిన పండితుడు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సంస్కృతం అభ్యసించాడు. ఆక్స్‌ఫర్డ్‌లో ప్రొఫెసర్, రచయిత, పాత్రికేయుడు, విమర్శకుడు. టెలివిజన్ రచయితగా ఎన్నో అవార్డులు పొందినవాడు.

పాల్ విలియమ్ రాబర్ట్స్

ప్రపంచదేశాలన్నింటిలో భారతదేశం ఒక్కటే నాకు స్వగృహాన్ని తలపింపజేస్తుంది. విమానం దిగగానే నేను నేలను చుంబించిన దేశం అదొక్కటే -



Ralph Waldo Emerson

(1803-1882), అమెరికన్ రచయిత, వ్యాసకర్త, ఉపన్యాసకుడు, యూనిటేరియను బోధకుడు.

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

తూర్పుదేశం ఎంత ఉన్నతమైనదో -
యూరప్ అంత అల్పంగా అనిపిస్తుంది.

* * *

'సర్వంఖల్విదంబ్రహ్మ' అనేది- ఎంత
గొప్పభావన!



Dr. Arnold Joseph Toynbee

(1889-1975), ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుడు. ఆయన చారిత్రక పరిశోధనలు 'ఏ స్టడీ ఆఫ్ హిస్టరీ' పేరుతో 12 సంపుటాలుగా ప్రచురితమయ్యాయి.

ఆర్నాల్డ్ జోసెఫ్ టాయెన్‌బీ

భారత్‌వైపు మళ్ళుదాం.
ఆమె పెట్టే ఆధ్యాత్మిక భిక్ష మనిషిని
మనీషిగా మారుస్తుంది. ఆధ్యాత్మిక జ్యోతి భారతీయుల
ఆత్మల్లో ఇంకా సజీవంగా ఉంది.
ప్రపంచానికి తనదైన ఉదాహరణను
భారత్ అందిస్తూనే ఉంది. మానవజాతి తననుతాను
ఆత్మహననం నుంచి రక్షించుకోవడానికి
మరేదీ ఇంతగా సహాయపడదు.

(1951-), ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు, గాయకుడు, నటుడు, గీత రచయిత - 16సార్లు గ్రామీ అవార్డును, 4 బ్రిట్స్, ఓసాం గోల్డెన్ గ్లోబ్ అవార్డులను పొందాడు. సాంఘిక సేవకుడు. దాత.



Sting

స్టింగ్ (జి.ఎమ్. థామస్ సమ్నర్)

భారతీయ సంగీతాన్ని బాగా అధ్యయనం చేసి, అందులో మెళుకువలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నాను. రకరకాల మధుర రాగాలను శృతిబద్ధంగా, తాళంలో పాడటం ఎంత క్లిష్టమైన పనో నాకు తెలుసు. ఆ భారతీయ సంగీతం నాకు వ్యసనంగా మారింది. నా శేషజీవితమంతా ఆ సాధనలో వుంటా. మధురమైన, అద్భుతమైన భారత్‌ని కనుగొంటా.



భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతలపై
ఆసక్తి వున్న ప్రఖ్యాత హాలీవుడ్ నటి.

Julia Roberts

జులియా రాబర్ట్స్

భారతీయ ఆధ్యాత్మికతపై నాకు ఇష్టం
కల్గినప్పటి నుంచీ హిందూ ధర్మం యొక్క
బహుముఖ వ్యక్తిత్వం అంటే ఆకర్షణ ఏర్పడింది.
అందులో శుష్కమత విశ్వాసానికి
మించిన ఆధ్యాత్మికత వుంది.

(1863-1902) స్వామి వివేకానంద మహా యోగి, వేదాంతి, అద్భుతమైన ఆధునిక యుగ ప్రవక్త. నికోల టెస్ల, రోమన్ రోలాండ్, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, ఎల్లా వీలర్ విల్కాక్స్, జాన్ హెన్రీ రైట్ లాంటి మహామహులను ప్రభావితం చేసిన మహా వ్యక్తి.



Swami Vivekananda

స్వామి వివేకానంద

"నూతనంగా ఏదీ సృష్టించబడదు. అవ్యక్తం నుంచి వ్యక్తం అవటం మాత్రమే జరుగుతుంది" అనేది మన నేటి విజ్ఞానశాస్త్రం యొక్క తీర్పు. తాను యుగయుగాలుగా ప్రవచిస్తూ వస్తున్న ఈ మహాసత్యాన్ని మరింత సూటి అయిన ఆధునిక పరిభాషలో వ్యక్తీకరించబడటం హిందువుకి సంతోషం కలిగించే విషయం. ఆతని చిరంతన భావనను విజ్ఞానపు అత్యాధునిక నిర్ణయాలతో ధృవీకరించడం ముదావహం.

మాతృభాష - సంస్కృతం

"గ్రీకు, లాటిన్, గాతిక్ మొదలైన భాషలన్నీ భిన్న భిన్న కాలాలలో సంస్కృత భాష నుంచే ముఖ్యంగా వైదిక సంస్కృతం నుంచే ఉద్భవించాయి"

- కర్జన్

(Journal of Royal Asiatic Society of Britan and Ireland - 16th Edition - 177 page)

* * *

ప్రాచీన యూరోపియన్ భాషలన్నింటికీ తల్లి హిందూ దేశపు భాషయే. దేశంలో ఎన్ని మార్పులు సంభవించినా ఆ భాషను హిందూ దేశం నిలబెట్టుకో గల్గటం – ఆశ్చర్యం!

- టెయిలర్

(Samskrit Literature - 1834 - 2nd Edition)

* * *

ప్రపంచంలో ఏ వాఙ్మయం పుట్టకపూర్వమే సంస్కృతంలో వాఙ్మయం పుట్టింది. మానవ పుస్తక భాండాగారంలో ఋగ్వేదమే ప్రథమ గ్రంథము.

- Biography of words - nax-muller

ఇంతవరకు ప్రపంచములో బయలుదేరిన అద్భుత గ్రంథాలలో పాణిని వ్యాకరణ మొకటి. స్వతంత్ర ప్రతిభలోను, విషయ విమర్శలోను, సూక్ష్మ పరిశీలనలోనూ పాణినీయ వ్యాకరణంతో పోల్చదగిన గ్రంథం - ఏ దేశం సృష్టించుకోలేదు.

"నాతో కొందరు ఏకీభవించినా, ఏకీభవించకపోయినా, నా మట్టుకు నాకు ప్రపంచసాహిత్యంలో వాల్మీకి రామాయణం ఉత్తమోత్తమ గ్రంథంగా అనిపిస్తుంది."

- ఆర్. ఆర్. దివాకర్

(అప్పటి బీహార్ గవర్నరు - 21-7-1957 నాటిదినపత్రిక)

ప్రతి హిందూ బాలుడు బాలికయు సంస్కృత భాషాజ్ఞానం సంపాదించాలి. ప్రతి హిందువు అవసరమైనప్పుడు సంస్కృతంలో మాట్లాడగల్గి ఉండాలి.

- మహాత్మాగాంధీ

Mahatma Vol.II - P.361

ప్రపంచంలో ఏ భాషా సాధించలేని ఒక విశేషాన్ని సంస్కృత భాష సాధించింది.

– స్వామి వివేకానంద

* * *

రమ్యత, ధర్మ్యత – రెంటినీ అత్యున్నతంగా కలిపి అందించిన గ్రంథం శ్రీమద్రామాయణం మాత్రమే.

– స్వామి వివేకానంద

* * *

నైతికంగా, ధార్మికంగా సంస్కృతం మానవులకు కల్గించే అభ్యున్నతి నిరుపమానమైనది. ప్రపంచంలో ఎక్కడెక్కడకి సంస్కృత భాష పాకిందో అక్కడక్కడ మానవహృదయానికి మృదుత్వం ఏర్పడింది.

– రవీంద్రనాథ్ టాగోర్

ప్రపంచంలో ఏ భాషా సాధించలేని ఒక విశేషాన్ని సంస్కృత భాష సాధించింది.

– స్వామి వివేకానంద

* * *

రమ్యత, ధర్మ్యత – రెంటినీ అత్యున్నతంగా కలిపి అందించిన గ్రంథం శ్రీమద్రామాయణం మాత్రమే.

– స్వామి వివేకానంద

* * *

నైతికంగా, ధార్మికంగా సంస్కృతం మానవులకు కల్గించే అభ్యున్నతి నిరుపమానమైనది. ప్రపంచంలో ఎక్కడెక్కడకి సంస్కృత భాష పాకిందో అక్కడక్కడ మానవహృదయానికి మృదుత్వం ఏర్పడింది.

– రవీంద్రనాథ్ టాగోర్

సంస్కృతభాషా నిబద్ధాలైన భారతీయ భావాలు యూరోపియన్ల హృదయాలకు మృదుత్వాన్నిచ్చాయి. సంస్కృత గ్రంథాలు, వాటి అనువాద గ్రంథాలే అక్కడ నాగరికత నెలకొల్పాయి.

– హ్యూగోవల్వనే
అప్పటి భారత ఫిన్‌లాండ్ రాయబారి

* * *

మా దేశపు ప్రభుత్వం సంస్కృత భాషను నేర్చిన వానినెవనినైనా స్వతంత్ర భారతదేశానికి దూతగా పంపితే బాగుంటుందని భావించింది. నేను 35 సం॥ క్రితం మా దేశంలోని విశ్వవిద్యాలయంలో సంస్కృతం అభ్యసించి వుండటం వల్ల నాకు ఈ బాధ్యత ఇవ్వబడింది.

– హ్యూగోవల్వనే
భారత్‌లో ఫిన్‌లాండ్ రాయబారి (1953)

అర్థంకాకపోయినా కూడా వినేవారి చెవులకు ఇంపును కల్గించే భాష సంస్కృత భాష. గ్రీకు – లాటిన్‌లలో కూడా ఇంత మధురమైన వృత్తాలు లేవు.

– మాక్డోనెల్

* * *

ప్రాచీన భారతదేశం యొక్క ప్రతిరూపాన్ని మేము ఆ దేశాల్లో చూసాం (కాంబోడియా, చైనా, జపాన్) – భారతీయ భావాలు, భారతీయ సంస్కృతి భారతీయ భాష ఆ దేశాల్లో ప్రతిబింబించి వుండటం మేమూ చూసాము. ఇది భారతదేశ యథార్థశక్తికి సూచకం.

– జవహర్‌లాల్ నెహ్రూ

* * *

ప్రపంచంలో ఇంచుమించు ప్రతిదేశపు సంస్కృతి మీదా భారతీయ ప్రభావం కనబడుతుంది. జపాన్‌లోని కొన్ని దేవాలయాలలో హిందూ దేవతలు ఆరాధింపబడటాన్ని నేను స్వయంగా చూసాను. నేటి సైన్సు ప్రభావం ముందర ఇతర మత సిద్ధాంతాల, పిడివాదాలు కూలిపోవటాన్ని చూస్తాము.

– జవహర్‌లాల్ నెహ్రూ

Comments by various intellectuals

Salil Gewali has lovingly compiled an excellent set of quotations that illustrate how highly great thinkers from all over the world valued Indian spiritual culture and how it transformed their lives. An inspirational read that reminds us of our amazing ancient heritage and why we need to incorporate it into our lives as modern Indians.

- Prof Chitra Divakaruni, US based renowned writer, her famous novel, 'The Mistress of Spices' was released as a film starring Aishwarya Rai and Dylan McDermott.

***

This compilation is simply outstanding! I never knew that such a compilation exists and we all should be thankful to the author! These great quotes should be embossed on plaques and displayed on the walls of our Parliament, State Assembly Halls, and at all our educational institutions. Most importantly, the material should be made a compulsory reading for all the school students — elaborating more on '*who is who*' and the monumental contributions of these intellectual giants.

- Prof. A. V. Murali, Ph. D, Former NASA scientist, Houston, Texas

(Prof. Murali was an internationally recognized former NASA scientist in the fields of geochemistry/cosmochemistry and Planetary Science. He was one of the few scientists selected to study the lunar samples collected by both Apollo, USA and Luna (former USSR) missions and explain the origin and evolution of Moon)

***

'Great minds on India' is a great book. More than an East/West philosophical encounter, this book reveals how the Upanishads and other Indian classics transformed the thinking of many western thinkers. '*Great minds on India*' brings to light the ancient wisdom of the East, and reminds us in the West that spiritual knowledge, not the pursuit of pleasure, is the true source of happiness. The Modern science even confirms the wisdom of *Vedanta*.

- Robert Maldonado, Neuropsychologist, New York

This book communicates the great impact of Indian wisdom on the great thinkers throughout history. It has shown the impact of the ancient thought and wisdom on prominent intellectuals and influential people whose contributions to the world are immeasurable. One of its contributions is to place these related impacts in one book so that comparative studies on the impacts and thought can be made. One thing that impressed me so much about this book is its wide span of time and thinkers across history covering a broad spectrum of subjects. The profound importance of Indian wisdom is shown throughout by the greatest of the great rational thinkers. Undoubtedly, India has served as a beacon of light throughout time, and will continue to do so.

- Dr. Carolyn D. Heising, PhD, Nuclear Scientist, Iowa State University, USA

***

It seems to me that one of the distinctions that can be usefully made between the East (beginning with India) and West (epitomized in the USA) is that the West has excelled at investigating and manipulating the Exterior world, while the East has specialized in understanding and transforming the Interior world. This book is a superb eye-opener.

- Dr. K Bruder, Communication scholar, psychotherapist, Michigan, USA

***

Hi Salil Gewali, I suddenly came upon your book. I thoroughly read it from the start to finish! No one can deny the vast expanse of eternal wisdom from beautiful Mother India. I can personally attest to my own self-perceived growth in immeasurable degrees, thanks to the Spiritual and Philosophical Sages and Geniuses she has gifted us with. Thank you so much for the enlightenment.

- Timothy Hart, Philadelphia, Pennsylvania, US

Congratulation for an excellent compilation. As other scholars my intense efforts in quest of real wisdom led me to Indian spiritualism. I can't describe this experience, neither to show it. Every Act is Gratitude, Meditation, and Devotion now, I can live my humble vocation in Joy at every moment... the credit goes to the Indian literature. Well, please do not forget to mention Pythagoras of Samos, who made a long journey into the Indus, and studied the ***Sulba Sutras*** and carried to Greece, studies including geometry and trigonometry — with applications to astronomy, geography, navigation etc, and the spiritualism.

- **Prof. Philippe Le Marchall,** Brittany, France

***

I must congratulate Salil Gewali for bringing out such a wonderful booklet containing the quotes of the world renowned intellectuals on Vedas, Upanishads and the Gita which are in appreciation about the supremacy of the Indian wisdom. The youth of today should be wholly aware these great quotes so that they will have better appreciation of our Indian culture, tradition and heritage.

- **Dr. D. Swaminadhan,** a prominent scientist, UNESCO International Consultant, Vice Chancellor of Jawaharlal Nehru Technological University, Hyderabad

***

At the age of 59, I am still a student of India and I have not come across such a RICH compilation by anyone. I am absolutely thrilled at the quality and depth of this compilation.

A 'must read' for every scientist and an educated man.

- **S. Murthy Divakaruni,** Energy & Utilities Senior Executive, Texas, USA

***

Thanks for the enlightening compilation of the quotes by the most renowned scholars. India's knowledge is what we need to live in a better way, in a human way. Spiritual masters have brought us the light we need to join East with West. I hope someday this will be a reality, and we will be able to develop our spiritual nature. East, specifically India, is the light the world needs for real progress, as a civilized humanity. Yes, we have the privilege of access to Vedic Scriptures, it's the best contribution that India has made to all human kind, and to all living entities.

- **Cynthya Tejada Del Pozo,** Lima, Arequipa, Peru

***

It is a must-read for every Indian, particularly for him or her who is not very happy with the image of India as projected today by some unpatriotic, unscrupulous people with vested interests. It is a shame that we do not think highly of our own motherland and look to the West for whatever reasons.

- **Omar Luther King**, columnist, Delhi

***

I greatly love the slides show presentation of '**Great minds on India**' by Salil Gewali. Being a lover of science, philosophy, and literature, I have long believed that many of these great minds had an eastern influence to many of their ideas. It is enlightening to have such connection acknowledged and so well documented. I find it too interesting that eastern thought is so permeated with the concept that there are different aspects to what we think of as Self. While different traditions will split it up in different ways, they seem to agree that there is a self that is driven by emotion and a self that is driven by rationality. The east goes beyond these two selves to explain the *Ultimate Unchanging Supreme Truth*, **'Absolute Brahman.'**

- **G. Andrew**, New England, USA

***

It was very rewarding to read the book '**Great minds on India**' It is a non-trivial compilation of the critical observations made by intellectual giants, mostly from the west, on the Hindu philosophy. The editing and the selection task is superb. This book is a good starting point for anyone interested in getting a glimpse of the immense wealth of knowledge that existed in the ancient Indian sub-continent.

- **Dr. Laxmi P Gewali**, University of Nevada, Las Vegas, USA

***

It is a remarkable effort to compile the words of wisdom about treasure of Indian knowledge, heritage and legacy from the mouths or pens of greatest scholars of the world around. The educational institutes should incorporate this book in academic curriculum if they really revere this sacred land.

- **Dr. Priyanka Rao**, California, USA

***

The book is a wonderful source of inspirational thoughts for we all Indians who have lost the sight of India's values and her contribution to the world and to the modern science. It is doubtlessly a mirror of the intellectual
prowess of our rishis who created Vedas and Upanishads.

- Prof Shubham Das, Switzerland

***

An excellent depiction of who we are and what the scholars of the world thought about our religion, culture, ancient wisdom, and glorious History of the greatest land in the world.

- Girish Gandhi, scholar, Florida, USA

***

This is a beautiful book, with quotes of great thinkers of the world. Many great minds agree on India as the cradle of divine philosophy.

- Susanne Steinicke, Hamburg, Germany

***

It is truly a enlightening experience to know what is Vedas, Vedanta and India from perspective of the renowned intellectual Giants of the West especially in India when pseudo intellectuals, politicians and its own people denigrate it and demean it in name of secularism. Often facts are distorted to suit personal and political agenda. This book by Salil Gewali will certainly help in bridging the gap in knowing real India and her real culture and fathomless wisdom. In India all the facts and past achievements are deliberately hidden from the masses. I hope every Indians should know these facts and look up to the cultural and intellectual heritage of India which was the foundation of wealth, peace and prosperity of ancient Indian civilization.

- Rashmi Sahu, Lt Cdr (Retd), Chandigarh

***

The collection of comments about India, by the world renowned intellectuals is a commendable attempt by Salil Gewali. The book makes us feel proud of the rich heritage inherited by us and it shall also serve the purpose of reminding Indians to take the past glory to newer heights in the coming time.

- Sanjeev Trivedi, A noted business consultant, Gujarat.



ఆధునిక భౌతిక శాస్త్రంలో పేరు పొందినవీ, శాస్త్రీయ విజయాలుగా పొంగిపోతున్నవన్నీ పురాతన హైందవ జ్ఞానం నుండి స్ఫూర్తి పొందినవే. పునర్నిర్మించినవే.

- జూలియస్ ఆర్. ఓపెన్‌హీమర్
ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త



ఇతర మతాలను కూడా గౌరవంగా అక్కున చేర్చుకోగలిగిన ఒకేఒక మతం హిందూమతం. ఎందుకంటే ప్రతి ఒక్కరూ దైవకృప పొందటానికి అర్హులేనని ఆ మత ప్రతిపాదన.

– లిండా జాన్సన్
ప్రఖ్యాత రచయిత్రి, అమెరికా



భారతీయ ఆధ్యాత్మికతపై నాకు ఇష్టం కల్గినప్పటి నుంచీ హిందూ ధర్మం యొక్క బహుముఖ వ్యక్తిత్వం అంటే ఆకర్షణ ఏర్పడింది. అందులో శుష్కమత విశ్వాసానికి మించిన ఆధ్యాత్మికత వుంది.

- జూలియా రాబర్ట్స్
ప్రఖ్యాత హాలీవుడ్ నటి

Price : ₹ 150